# కలం నిఘా

తెలుగు దినపత్రిక

WWW.KALAMNIGHA.COM

హైదరాబాద్ బుధవారం 23 ఏప్రిల్ 2025

సంపుటి: 15, సంచిక: 16, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ఏప్రిల్ 28న విశాఖ మేయర్ ఎన్నిక



విశాఖపట్నం ఏప్రిల్ 22 (నిఘా న్యూస్): విశాఖ నగరపాలక సంస్థ జీవీఎంసీ మేయర్ ఎన్నిక ఏప్రిల్ 28న ఉదయం 11 గంటలకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ..మిగతా 2లో




శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్

## సివిల్స్ తుది ఫలితాలు విడుదల

2

# సుప్రీంకోర్టు కన్నా పార్లమెంటే ఎక్కువ

ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకు లేదు

సుప్రీంకోర్టును బెదిరిస్తున్నారన్న కాంగ్రెస్

తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి



న్యూఢిల్లీ ఏప్రిల్ 22(నిఘా న్యూస్): చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ పార్లమెంటును మించినది ఏదీ లేదని పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా మూడు నెలలోపే ఆ బిల్లులను ..మిగతా 2లో

## సౌదీలో ప్రధానికి జెట్ ఫైటర్లతో స్వాగతం

రెండు రోజుల పర్యటనలో పలు అంశాలపై ఒప్పందాలు కుదిరే అవకాశం



2

లిక్కర్ నిందితుల బట్టలూడదీసేందుకు

# సహకరిస్తాను

ఏపీ మద్యం కుంభకోణంలో తన పాత్ర విజిల్ బ్లోయర్‌లాంటిది

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి



విజయవాడ ఏప్రిల్ 22 (నిఘా న్యూస్): ఏపీ మద్యం కుంభకోణంలో తన పాత్ర విజిల్ బ్లోయర్‌లాంటిదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. 'తప్పించుకునేందుకే దొరికిన దొంగలు, దొరకని దొంగలు నా పేరుని లాగుతున్నారు. ఏ రూపాయీ నేను ముట్టలేదు. లిక్కర్ దొంగల దుస్తులు సగమే విప్పారు. వారి మిగతా దుస్తులు విప్పేందుకు పూర్తిగా సహకరిస్తాను అని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో పాత్రధారి, సూత్రధారి కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డేనని ఇటీవల విజయసాయిరెడ్డి వెల్లడించిన సంగతి తెలిసిందే. "మద్యం కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ రాజ్ కెసిరెడ్డే. దీనికి సంబంధించి చెప్పాల్సి వస్తే మరిన్ని వివరాలు భవిష్యత్తులో వెల్లడిస్తా" అని అప్పట్లో ఆయన చెప్పారు. ఈ కేసులో సోమవారం కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విజయ సాయిరెడ్డి 'ఎక్స్'లో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

# కాశ్మీర్‌లో నెత్తుటి మరకలు

## 27 మంది మృతి మరో 20 మంది పరిస్థితి విషమం




- అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యా టకులే లక్ష్యంగా కాల్పులు
- 40 మంది పర్యాటకులను చుట్టుముట్టిన ఉగ్రవాదులు
- మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ఘటన
- మడుగులో ఉన్న మృత దేహాలతో భీతావహ వాతావరణం
- ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం
- ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదన్న ప్రధాని
- ఘటన స్థలానికి చేరుకున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా

శ్రీనగర్ ఏప్రిల్ 22 (నిఘా న్యూస్): జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాటకులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యా టకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. అనంతరం విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమాచారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు, కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ..మిగతా 2లో

అనర్హులకు ఇండ్లు కేటాయిస్తే...

## అధికారులనే బాధ్యులు చేస్తాం



ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే

ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి

కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

2

అంచనాలు పెంచి..

## దోపిడీ చేస్తున్న చంద్రబాబు

వైఎస్ఆర్‌సీపీ సమావేశంలో ప్రభుత్వంపై జగన్ ఫైర్



2

నేడు హైదరాబాద్

## స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ.. భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు




హైదరాబాద్ ఏప్రిల్ 22 (నిఘా న్యూస్): హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్‌ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు ..మిగతా 2లో



## బీజేపీకి ఏపీ రాజ్యసభ సీటు!

కేంద్రమంత్రి అమిత్ షాతో రాజ్యసభ సీటుపై చర్చ

బనకచర్లపై కేంద్రమంత్రి పాటిల్‌కు ప్రతిపాదనలు

2



2


## కర్రిగుట్టల్లో కాల్పుల మోత

బచావో కర్రిగుట్టలు పేరుతో సీఆర్‌పీఎఫ్ బలగాల భారీ ఆపరేషన్

బతుకమ్మకుంటకు

## జీవం పోసిన న్యాయస్థానం

చారిత్రక తీర్పు చెప్పిన సిటీ సివిల్ కోర్టు



2



# సివిల్స్ తుది ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ మంగళవారం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం వెయ్యికిపైగా ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీ కోసం గత ఏడాది ఫిబ్రవరిలో యూపిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపిఎస్సి సెప్టెంబర్ 20 నుంచి 29 తేదీ వరకూ మెయిన్స్ నిర్వహించింది. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారిగా పర్సనల్ ఇంటర్వ్యూలు అయ్యాయి. తుది ఫలితాను మంగళవారం విడుదల చేసింది. 1009 మంది ఇందులో ఎంపిక కాగా.. జనరల్ కేటగిరీలో 335, ఇడబ్ల్యూఎస్ 109, ఒబిసి 318, ఎస్సి కేటగిరీలో 160, ఎస్టి కేటగిరలో 87 మంది ఎంపికయ్యారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు తమ సత్తా చాటారు. దేశంలో ప్రతిష్టాత్మక సర్వీసుల్కైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సివిల్ సర్వీసులు సాధించాలని యువత కలలుకంటుంటారు. ప్రతీయేటా వేలాది మంది సివిల్స్ కోసం పోటీపడుతుంటారు. గత సంవత్సరం సివిల్స్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారికి యూపీఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షల తుది ఫలితాలను ప్రకటించింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్, వివిధ గ్రూప్ 'ఆ', గ్రూప్ 'ఇ' సెంట్రల్ సర్వీసెస్‌లకు నియామకాలకు మొత్తం 1,009 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఫలితాల్లో శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఇ. సాయి శివాని 11, బన్నా వెంకటేశ్ 15, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62 , సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతన్ రెడ్డి 110, చెన్నం రెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకులతో సత్తాచాటారు.

# కర్రిగుట్టలో కాల్పుల మోత

## బచావో కర్రిగుట్టలు పేరుతో సీఆర్‌పీఎఫ్ బలగాల భారీ ఆపరేషన్

**ములుగు ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఇవాళ తెల్లవారుజాము నుంచి కాల్పుల మోత మోగుతోంది. వెంకటాపురం మండల పరిధిలోని కర్రిగుట్ట పై బాంబులు అమర్చామని, అటువైపు ఆదివాసీలు ఎవరూ రావొద్దంటూ ఇటీవలే మావోయిస్టుల నుంచి ఓ లేఖ విడుదలైన విషయం తెలిసిందే. ఇక కర్రిగుట్టల్లో ఓ కీలక నేత నేతృత్వంలో భారీగా మావోయిస్టులు అక్కడ సంచరిస్తున్నారనే సమాచారం మేరకు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల పోలీసుల అధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ బలగాలు 'బచావో కర్రిగుట్టలు' పేరుతో భారీ ఆపరేషన్ చేపడుతున్నాయి. అయితే, ఛత్తీస్‌గఢ్ వైపు నుంచి సీఆర్‌పీఎఫ్ బలగాలు వరుసగా కాల్పులు జరుపుతూ మావోయిస్టులను వెంబడిస్తుండగా.. వారంతా వేగంగా కర్రిగుట్టల వైపు కదులుతున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇప్పటికే అక్కడ మోహరించిన భద్రతా బలగాలు కర్రిగుట్టలను చుట్టుముట్టాయి. ఈ పరిణామంతో అక్కడ ఏం జరుగుతుందనే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది.

# అంచనాలు పెంచి.... దోపిడీ చేస్తున్న చంద్రబాబు

## పిఎసి సమావేశంలో ప్రభుత్వంపై జగన్ ఫైర్

**అమరావతి ఏప్రిల్ 22(నిఘా న్యూస్):** ప్రతిపనిలోనూ అంచనాలను పెంచి దోచేస్తున్నారని, కూటి ప్రభుత్వంపై వైకాపా అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు పార్టీ పొలిటికల్ అఫర్స్ కమిటీ ,పీఏసీ సమావేశంలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. విశాఖలో 3 వేల కోట్ల భూమిని ఊరుపేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు 1500-2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. 36 వేల కోట్ల పనులను ఇప్పుడు 77 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదని వైఎస్ జగన్ అన్నారు. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబునాయుడు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు. గత ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ప్రజల తరఫున మనం పోరాటాలు ఇప్పటికే మొదలుపెట్టాం. పోరాటాలు ముమ్మరం చేస్తాం అన్నారు. వైఎస్ జగన్ ప్రజల తరఫున గొంతు విప్పాలి.

# కాశ్మీర్‌లో నెత్తుటి మరకలు

మొదటి పేజీ తరువాయి...

ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జుల్కె 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉ ంటుంది. ఈ నేపథ్యంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉ న్నతస్థాయి విచారణ చేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు. కాకా ఈ ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర ఆందోళన వ్యక్తపరిచారు. ఉగ్రవాదులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# ఏప్రిల్ 28న విశాఖ మేయర్ ఎన్నిక

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు.ఏప్రిల్ 24 లోగా ఎన్నికల షెడ్యూల్ ఆహ్వాన పత్రాలు సభ్యులకు పంపిస్తామని ఆయన మంగళవారం ప్రకటించారు. మేయర్ ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం 28వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామన్నారు.

## అనర్హులకు ఇండ్లు కేటాయిస్తే...

# అధికారులనే బాధ్యులు చేస్తాం

### ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి
### భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
### ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి
### కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికి ముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ- తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూ భారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండిరగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడిరచారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉ పయోగించుకోవాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు కన్నా పార్లమెంటే ఎక్కువ

మొదటి పేజీ తరువాయి...



క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయ వ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే,ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిరచింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.

# బీజేపీకి ఏపీ రాజ్యసభ సీటు!

### కేంద్రమంత్రి అమిత్ షాతో రాజ్యసభ సీటుపై చర్చ
### బనకచర్లపై కేంద్రమంత్రి పాటిల్‌కు ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** ఢిల్లీ పర్యటనలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడిపారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించిన సీఎం చంద్రబాబు, కేంద్ర హోంశాఖ మంత్రితో కీలక చర్చలు జరిపారు.. ప్రధానంగా రాజ్యసభ ఉప ఎన్నికలపై చర్చించినట్టుగా తెలుస్తోంది. ఏపీ నుంచి ఖాళీ అయిన రాజ్యసభ సానాన్ని భర్తీ చేసే అంశంపై నిర్ణయం తీసుకున్నట్టుగా సమాచారం. విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం భర్తీపై ప్రధానంగా చర్చ జరిగినట్టుగా చెబుతున్నారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 29వ తేదీ తుది గడువు ముగియనుంది. ఇప్పటి వరకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మొత్తం నలుగురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేశారు.. మోపిదేవి వేంకట రమణ, బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్య, విజయసాయి రెడ్డి. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామాలు చేయగా, ఇప్పటికి మూడు స్థానాలు భర్తీ చేశారు.. ఇక, మిగిలిపోయిన నాల్గో స్థానం భర్తీపై బీజేపీ, టీడీపీ మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది. ఖాళీ అయిన స్థానాలకు ఇద్దరు టీడీపీ నుంచి రాజ్యసభ సభ్యులుగా సానా సతీష్, బీద మస్తాన్ రావు ఎన్నిక కాగా, మూడవ స్థానాన్ని బీజేపీ.. ఆర్ కృష్ణయ్యతో భర్తీ చేసింది.. నాలుగవ స్థానాన్ని భర్తీ చేసే అంశంపై ఈ రోజు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాతో టీ-డీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు కీలక సమాలోచనలు చేశారు.. దీనిపై ఈరోజో..రేపో.. అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందంటున్నారు..ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్‌తో భేటీ- అయ్యారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా ఎంపీలు పాల్గొన్నారు. మే 2న ప్రధాని మోదీ అమరావతి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై అమిత్‌షాతో చంద్రబాబు చర్చించారు.


# సివిల్స్ తుది ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ మంగళవారం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం వెయ్యికిపైగా ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీ కోసం గత ఏడాది ఫిబ్రవరిలో యూపిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపిఎస్సి సెప్టెంబర్ 20 నుంచి 29 తేదీ వరకూ మెయిన్స్ నిర్వహించింది. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారిగా పర్సనల్ ఇంటర్వ్యూలు అయ్యాయి. తుది ఫలితాను మంగళవారం విడుదల చేసింది. 1009 మంది ఇందులో ఎంపిక కాగా.. జనరల్ కేటగిరీలో 335, ఇడబ్ల్యూఎస్ 109, ఒబిసి 318, ఎస్సి కేటగిరీలో 160, ఎస్టి కేటగిరలో 87 మంది ఎంపికయ్యారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు తమ సత్తా చాటారు. దేశంలో ప్రతిష్టాత్మక సర్వీసుల్కైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సివిల్ సర్వీసులు సాధించాలని యువత కలలుకంటుంటారు. ప్రతీయేటా వేలాది మంది సివిల్స్ కోసం పోటీపడుతుంటారు. గత సంవత్సరం సివిల్స్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారికి యూపీఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షల తుది ఫలితాలను ప్రకటించింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్, వివిధ గ్రూప్ 'ఆ', గ్రూప్ 'ఇ' సెంట్రల్ సర్వీసెస్‌లకు నియామకాలకు మొత్తం 1,009 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఫలితాల్లో శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఇ. సాయి శివాని 11, బన్నా వెంకటేశ్ 15, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62 , సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతన్ రెడ్డి 110, చెన్నం రెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకులతో సత్తాచాటారు.


# సౌదీలో ప్రధానికి జెట్ ఫైటర్లతో స్వాగతం

### రెండు రోజుల పర్యటనలో
### పలు అంశాలపై ఒప్పందాలు కుదిరే అవకాశం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 22(నిఘా న్యూస్):** ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే, రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీవల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. రెండు రోజులపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నాను' అని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మన బంధం బలోపేతం కావడంతో మోడీకి ఆదరణ పెరుగుతోంది.

## నేడు హైదరాబాద్

# స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక



మొదటి పేజీ తరువాయి...

చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81ఎక్స్ అఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది. పార్టీల వారిగా బలాబలాలు చూస్తే ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ అఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ అఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ అఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ అఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ, 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.

# బతుకమ్మకుంటకు జీవం పోసిన న్యాయస్థానం

### చారిత్రక తీర్పు చెప్పిన సిటీ సివిల్ కోర్టు


**అంబర్ పేట ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** అంబర్ పేట మండలంలోని బతుకమ్మ కుంట విషయంలో హైడ్రా వాదన నిజమైంది. సుదీర్ఘ విచారణలో నిజమే గెలిచింది. మంగళవారం సిటీ సివిల్ కోర్టు చారిత్రక తీర్పునిచ్చింది. బతుకమ్మ కుంట చెరువు కాదు, ఆ స్థలం నాదే అని కోర్టుకెక్కిన ఎడ్ల సుధాకర్ రెడ్డి వాదనలో నిజం లేదని తేల్చి చెప్పింది. ఎడ్ల సుధాకర్ రెడ్డి వేసిన సివిల్ సూట్ ను సిటీ సివిల్ కోర్టు డిస్మిస్ చేసింది. రెవెన్యూ రికార్డులు, విలేజ్ మ్యాప్‌లు, సేటిలైజ్ ఇమేజ్‌లు, సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ఆధారంగా బతుకమ్మ కుంటపై హైడ్రా తరఫు న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించారు. దాదాపు నెల రోజుల పాటు వాదోపవాదాల అనంతరం సిటీ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎం. వెంకటేశ్వర రావు బతుకమ్మ కుంటకు ప్రాణం పోస్తూ తీర్పునిచ్చారు. ఈ తీర్పుతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు ఆటంకాలు తొలిగాయి. నగరంలో చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన హైడ్రాకు ఈ తీర్పు ఊతమిచ్చినట్టయ్యింది. ఈ తీర్పును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వాగతించారు. హైడ్రా తరఫున వాదనలు వినిపించిన హైడ్రా, హెచ్ ఎండీఏ, జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్లు కె. అనిల్‌కుమార్, ఎస్. శ్రీనివాస్, బి. అజయ్, ప్రభుత్వ తరఫు న్యాయవాది బి. జనార్దన్, హైడ్రా లీగల్ అంశాలను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ మోహన్, హైడ్రా న్యాయ సలహాదారు శ్రీనివాస్‌తో పాటు అతని సహచర లాయర్లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంలో హైడ్రా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నగరంలో చేపట్టిన 6 చెరువులలో బతుకమ్మ కుంట ఒకటి. హెచ్ ఎండీఏ నిధులు సమకూర్చుతున్న ఈ చెరువుల అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభమైన విషయం విధితమే.



### గత ఫిబ్రవరిలో పనులు ప్రారంభం

ఈ ఏడాది ఫిబ్రవరి 18వ తేదీన అంబర్ పేట బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను హైడ్రా ప్రారంభించింది. మోకాలు లోతు మట్టి తీయగానే బిరబిరా గంగమ్మ బయటకొచ్చింది. బతుకమ్మ కుంట బతికే ఉందని నిరూపించింది. బతుకమ్మ కుంట కాదు, ఇది మా స్థలమంటూ ఎడ్ల సుధాకర్‌రెడ్డి చేసిన వాదనలో పస లేదని నాడే రుజువు చేసింది. అంబర్‌పేట మండలం, బాగ్ అంబర్‌పేట్‌లోని సర్వే నంబరు 563లో 1962 -63 లెక్కల ప్రకారం బతుకమ్మ కుంట విస్తీర్ణం 14.06 ఎకరాలు కాగా.. బఫర్ జోన్‌తో కలిపి మొత్తం వైశాల్యం 16.13 ఎకరాలు. కబ్జాలకు గురై బతుకమ్మ కుంట బక్క చిక్కిపోయి కేవలం 5.15 ఎకరాలుగా మిగిలి పోయింది. దీనిని అభివృద్ధి చేయాలని స్థానికులు హైడ్రాను ఆశ్రయించారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి,అక్కడ ఉన్న నివాసాల జోలికి వెళ్లకుండా ఉన్న స్థలంలోనే చెరువును అభివృద్ధి చేస్తామని చెప్పారు. దీంతో స్థానికుల నుంచి హైడ్రాకు పూర్తి మద్దతు లభించింది. మంగళవారం కోర్టు తీర్పుతో స్థానికులు సంబరాలు చేసుకున్నారు. వెంటనే పనులు చేపట్టి వర్షాకాలం నాటికి చెరువు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని హైడ్రాను స్థానికులు కోరారు. వచ్చే బతుకమ్మ సంబరాలు అక్కడే చేసుకునేలా చెరువును అభివృద్ధి చేయాలని, హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తామని ముందుకొచ్చారు.

## సీఎం సహాయ నిధి అందజేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వే కోడూర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని తన ప్రధాన లక్ష్యంగా చేసుకుని ముందడుగు వేస్తోంది. ఆరోగ్య సమస్యల కారణంగా ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఈ మొత్తం చెక్కులను ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టీడీపీ పార్టీ ఇంచార్జ్, చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి స్వయంగా బాధిత కుటుంబాలను పరామర్శించి అందజేశారు. ఈ సందర్భంగా ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాన్ని ప్రభుత్వం కార్యరూపంలో ఆచరిస్తోంది. ఒక్క వ్యక్తి అనారోగ్యం పాలైతే, ఆ కుటుంబం మొత్తం కలత చెంది పోతుంది. అలాంటి సమయంలో ప్రభుత్వం పెద్దకొడుకులా బాధితుల వెంట నిలుస్తోందని పేర్కొన్నారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య సేవల పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయి. ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఆరోగ్య పరిరక్షణకు అద్భుత సేవలందిస్తోందని తెలిపారు.

## ప్రతి ఇంటికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందించాలి



**మల్లాపూర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ లో జరుగుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ తో ప్రతి కాలనీకి కాంగ్రెస్ శ్రేణులు వెళ్లారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాల అమలు తీరిపై ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం మల్లాపూర్ కాలనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కోఆర్డినేటర్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్షురాలు ఎంపీ పురందేశ్వరి జన్మదిన వేడుకలు



**కోరుకొండ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** ఏపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలు మంగళవారం కోరుకొండలో బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు అడపా సుధీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పుట్టిన రోజును పురస్క రించుకుని కేక్ కట్ చేసి ఎంపీ పురందేశ్వరికి పార్టీ శ్రేణులు, కూటమి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు సుధీర్ మాట్లాడుతూ ఎంపీగా ఉభయ గోదావరి జిల్లాలను ఎన్నుకోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా, రాజమండ్రి పార్లమెంట్ ప్రాంతానికి విశేష కృషి చేస్తున్నారని అందుకు నిదర్శనం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రోప్ వే మంజూరు, ఇటు విమానాశ్రయం అభివృద్ధి, అటు రైల్వే అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి యన లేనిదని అన్నారు. ప్రణాళిక బద్ధంగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీ పురందేశ్వరి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి రజిని, తగరంపూడి గణపతి, దేవి కన్నారావు చొంగ సత్యనారాయణ, బదిరెడ్డి దొర, గణేష్, తదితర ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఆప్కో కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నేతలు అధికారులతో కలిసి పర్యటించారు. మిగిలి ఉన్న చేపట్టవలసిన సిసి రోడ్డు ప్రాంతాలను పరిశీలించారు. అలాగే బస్తి దవఖాన ప్రహరీ మరుగు దొడ్ల నిర్మాణం మహిళా సంఘం కమిటీ హాల్ నిర్మాణం కోసం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా పనులు ప్రారంభమయ్యే విధంగా చూడాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, హరీష్ సురేష్ రవి కుమారు స్వామి లక్ష్మణ్ తిరుపతమ్మ పారిజాతం లక్ష్మి వెంకటేష్ ఎల్వీ రెడ్డి కృష్ణారెడ్డి తలారి చిన్న పాండు అనిల్ శంకర్ రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచిగా భూ భారతి

- భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు
- ధరణితో రైతులకు తీవ్ర అన్యాయం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా లోని షానగర్ గ్రామంలోని లక్ష్మీ గార్డెన్ లో భూభారతి, భూ రికార్డుల పునఃసమీక్ష (ఆర్ఓఆర్) కొత్త విధానంపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భూ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం, భూ వివాదాలను తగ్గించడం, రైతులకు భద్రత కల్పించడం ఈ కొత్త చట్టం ప్రధాన లక్ష్యమని వివరించారు. భూ భారతి యాప్ ఉపయోగం, భూమి హక్కులపై పూర్తి సమాచారం తెలిపారు. ధరణి పోర్టల్ వల్ల రైతులతో పాటు అధికారులు కూడా ఇబ్బందులు పడ్డారన్నారు. ఆన్లైన్ నమోదు చేసిన సమయంలో కొన్ని తప్పుల వల్ల, సవరణకు వీలు లేక ఎంక్వైరీ అనేది లేకపోవడంతో కోర్టులను మాత్రమే ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. ప్రతి సంవత్సరం మ్యానువల్ పహాని ఏర్పాటు చేయక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. ప్రస్తుత భూ భారతి చట్టం అక్కడబందీగా నిర్వహించేందుకు సన్నహాలు చేసిందన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ధరణి వ్యవస్థలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని, రైతులకు న్యాయం జరగలేదని అన్నారు. రైతులు తమ హక్కులను కోల్పోయి తీవ్ర మనోవేదనకు గురయ్యారని, దీనివల్ల ఆత్మహత్యలు కూడా జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో సాక్షాత్తు ఓ తహసిల్దార్ పైనే పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన కూడా జరిగిందన్నారు. ఈ తరుణంలో ప్రజల బలంతో వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కొత్త భూ భారతి చట్టం రైతులకు అండగా నిలుస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. రైతులు ఇకనుండి తమ భూముల సమస్యల కోసం తహసిల్దార్ ఆర్డీవో కలెక్టర్లను కలవవచ్చునని, సమస్యను వారికి విన్నవించుకొని పరిష్కరించుకునే వెసులుబాటును ఈ భూ భారతి చట్టం ద్వారా మనకు సంక్రమించిందని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను ఎన్ని ఇబ్బందులకు గురిపెట్టిన మనసులో పెట్టుకొని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరి రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతు రుణమాఫీ, బోనస్ లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రుణమాఫీ, ఇన్పుట్ సబ్సిడీ వంటి పునరుద్ధరణ చర్యలు తీసుకువచ్చిందని, రైతు కొనుగోలు కేంద్రాలను పెంచడంతో పాటు సన్నరకం వేసిన రైతులకు 500 రూపాయల బోనస్ కూడా అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 80 నుండి 90 శాతం రైతులు లబ్ధి పొందేందుకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. సాంకేతిక సమస్యల వల్ల కొందరికి రుణమాఫీ ఆలస్యం అవుతోందని, త్వరలో రెండు లక్షల లోపు రుణాలన్నీ మాఫీ కానున్నాయని పేర్కొన్నారు. కొత్త చట్టం అమలైనందున రైతులు ఎవరు కూడా ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని, భవిష్యత్తులో రైతులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ పెట్టబోతుందని తెలిపారు. ఈ సదస్సులో రైతులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సందేహాన్ని నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుపతి ముదిరాజ్, మండల స్పెషల్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్ కిరణ్, తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, డిప్యూటీ తహసిల్దార్ అరుణ్ కుమార్, అధికారులు, గ్రామస్తులు, రైతులు తదితరులు ఉన్నారు.

## భారతీయ సంస్కృతిలో రామాయణానికి విశేష ప్రాధాన్యత

### నందికొట్కూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**నందికొట్కూరు, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** శ్రీమద్రామాయణం కేవలం ఒక ఇతిహాస గ్రంథం మాత్రమే కాదు, ఒక సామాజిక, రాజకీయ మరియు సాంస్కృతిక గ్రంథం కూడా అని, ఇది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలను ప్రభావితం చేసినది, చేస్తూనే ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం వి. నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను అలరించినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప,



మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అర్హులైన వారినే యువ వికాసం పథకానికి ఎంపిక చేయండి

### బ్యాంకర్లు అధికారులతో కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమన్వయ సమావేశం

**నారాయణపేట, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగానిర్వహించి అర్హులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి ఆదేశించారు. ఎంపీడీవోలు, బ్యాంకర్లతో కలెక్టర్ రాజీవ్ యువ వికాసం పథకం అమలు, అర్హుల ఎంపికపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. దీనివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. వయస్సు, కులం, ఆదాయం, ఇతర ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని ఆమె సూచించారు.




ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 25 వరకు అర్హుల జాబితాను సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీఆర్డీవో మొగులప్ప, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.ఏ. రషీద్, ఇండస్ట్రీస్ జీఎం భరత్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న కాలనీ రహదారి

### సమస్యలతో సతమతమవుతున్న కాలనీ వాసులు



**మహేశ్వరం, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధి 16వ వార్డులో గత సంవత్సరం కాలంగా మురుగుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శాశ్వత పరిష్కారం మాత్రం చూపించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జల్పల్లి మున్సిపాలిటీ కేంద్రం పరిధి 16వ వార్డులో ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలోని కాలనీలో జనావాసాల మధ్య మురుగునీరు పొంగి పొర్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ స్థానిక కాలనీ వాసులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా నెలకొన్న ఈ సమస్యతో స్థానికులు పడరాని బాధలు పడుతున్నారు. మురుగునీరు కాలనీ మధ్యలో నిలవడంతో చెరువు కుంటలా తయారయింది ఫలితంగా దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయి. అవి కుట్టడంతో ప్రజల జ్వరాల బారిన పడుతున్నారు. దుర్వాసనతో స్థానికంగా తీవ్ర సమస్యలు ఉత్పన్న మవుతున్నాయంటూ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సమస్యకు సంబంధించి అనేక మార్లు సంబంధిత యంత్రాంగానికి ఫిర్యాదు చేసినా ఫలితం లేదంటూ కాలనీవాసులు వెల్లడించారు. సమస్య చెప్పినప్పుడే అప్పటికప్పుడు వచ్చి మ్యాన్ హోల్ క్లీన్ చేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చేయడం లేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆదేశాలు బేఖాతరు కాలనీలలో అన్ని సమస్యలే. మురుగు నీరు కాలనీ మధ్యలో కుంటలా ఏర్పడింది. దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా ఉన్నాయన్నారు. దోమల బారిన పడి కాలనీవాసులు జ్వరాల బారిన పడుతున్నారన్నారు. స్వయంగా ఇటీవల ఎమ్మెల్యే సబితా రెడ్డి వచ్చి మురుగు సమస్యను పరిశీలించారు. సమస్య ఉందని వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి 20 రోజులు దాటింది. కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది. అవుట్ లెట్ సమస్య ఉంటే పరిష్కరించుకున్నాము. అయినా కూడా అధికారుల్లో ఏమాత్రం చలనం లేదంటున్నారు. ఇకనైనా త్వరగా డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## మే మొదటి వారంలో.. ఫ్లైఓవర్ కింది భాగంలో రోడ్ల నిర్మాణం

### రంబుల్ స్ట్రిప్స్ తొలగిస్తాం: డిఈ ధర్మారెడ్డి

**అంబర్ పేట్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ పై ప్రమాద భరితంగా మారిన రంబుల్ స్ట్రిప్స్ ను తొలగించాలని బిఆర్ఎస్ నాయకుల డిమాండ్‌కు స్పందించిన అధికారులు ఫ్లైఓవర్ పరిసరాలను సందర్శించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఫ్లైఓవర్ పై ఇంచ్ ఎత్తులో ఏర్పాటు చేసిన రంబుల్ స్ట్రిప్స్ కారణంగా వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే వాటిని తొలగించాలని అధికారులను




కోరారు. కింది భాగంలో అధ్వానంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరారు. మంగళవారం ఆర్ అండ్ బి డిఈ ధర్మారెడ్డి, జిహెచ్ఎంసి,ట్రాఫిక్ అధికారులు ఫ్లైఓవర్ పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా డిఈ ధర్మారెడ్డి మాట్లాడుతూ మే నెల మొదటి వారం వరకు కింది భాగంలో కొత్త రోడ్లు ఏర్పాటు చేస్తామని, పై భాగంలో ఏర్పాటుచేసిన రంబుల్ స్ట్రిప్స్ కొన్నిటిని తొలగిస్తామని ఆయన తెలిపారు.

## హిమాయత్ నగర్ డివిజన్ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

### హాజరైన కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్



**హిమాయత్ నగర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** హిమాయత్ నగర్ డివిజన్ అభివృద్ధిపై మంగళవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిహెచ్ఎంసి, జలమండలి అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. డివిజన్ పరిధిలో రోడ్లు, పారిశుద్ధ్యం, మంచినీరు, డ్రైనేజీ, కలుషితనీరు తదితర సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత ఏ ఎమ్ హెచ్ ఓ హేమలత, స్ట్రీట్ లైట్ డిపార్ట్మెంట్ అశోక్, రామ్ కీ శ్రీకాంత్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ కిష్టయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, అశోక్, ఎతిరాజ్, వినోద్, ప్రభాకర్ గౌడ్, జానీ తదితరులు పాల్గొన్నారు.



**సామాజిక కార్యకర్త గోల్నాక శ్యామ్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు పేదలకు మంగళవారం అల్పాహారాన్ని పంపిణీ చేశారు. శ్యామ్ కుమార్తె సరళ, కుమారుడు చింటూల ఆధ్వర్యంలో నీలోఫర్ ఆసుపత్రి వద్ద దాదాపు 200 మంది పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్యాం కుటుంబ సభ్యులు రవి, అభిషేక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.**

*-నాంపల్లి, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):*

## జాతీయ అవార్డు గ్రహిత అందే భాస్కర్ కు సన్మానం



**ధర్మపురి, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జాతీయ అవార్డు గ్రహితకి శాలువాతో ఘనంగా సన్మానించారు. ధర్మారం మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్రపతిచే బిస్మిఖాన్ నేషనల్ యువ పురస్కారం రాష్ట్ర పతి అవార్డు గ్రహీత,101రకాల డప్పు వాయిదాయాలని ప్రదర్శించే డప్పు కళాకారుడు వాయిద్య నైపుణ్య గల వ్యక్తి అయన వాయిద్య కళను ప్రపంచం వ్యాప్తంగా అయన కళను ప్రపంచ వేదిక ల పై అమెరికా,యుఎస్ఏ,కెనడా వివిధ దేశాలలో ప్రదర్శన ఇచ్చిన అందే భాస్కర్ ను ధర్మారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవ దళ్ అధ్యక్షులు,కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి,ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షులు మద్దునాలా మల్లేశం, ప్రధాన కార్యదర్శి శాతరాజుల సుమన్, వెల్గటూర్ మండలం అధ్యక్షులు చెన్న కుమారస్వామి, కొంకటి రాజు, ఇరుగురాల స్వామి, బచ్చులి మల్లేశం,ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వివిధ అభివృద్ధి పనులపై జరిపిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న కమిషనర్ సరస్వతి, మేనేజర్ నాగేశ్వరరావు, డిఈ వెంకన్న, ఇంజనీర్ వినీల్ గౌడ్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అరుణ, ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

*–బాలాపూర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):*

## 112 రోజుల్లో 87 మావోయిస్టుల మృతి

### చత్తీస్ గడ్ లో ఎదురు కాల్పుల్లో మావోయిస్టు మృతి




**చింతూరు, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** చతిస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఒక హార్డ్ కోర్ మావోయిస్టు మృతి చెందాడు. భస్థర్ రేంజ్ డి ఐ జి( ఆపరేషన్ ) సుందర్ రాజ్ పట్వా, డీఐజీ కమలోచన కశ్యప్, బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం బీజాపూర్ జిల్లా బేధర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేరపి - తొండసం పార గ్రామాల మధ్య అడవుల్లోని గుట్టలపై మావోయిస్టులు దాగి ఉన్నారని పక్కా సమాచారం అందటంతో చత్తీస్గడ్ ఆర్మడ్ ఫోర్స్, 9/ఈ కోయ్ భద్రతాబలగాలు సోమవారం ఉదయం నుండి జల్లెడ పట్టడానికి బయలుదేరాయని మంగళవారం ఎదురు కాల్పులు జరిగాయని కాల్పుల అనంతరం సంఘటన స్థలాన్ని పరిశీలించగా పరిశీలించగా ఒక మావోయిస్టు మృతి చెందాడు అన్నారు. అతన్ని గుండెపూడి ఆర్ పి సి మిలిషియా ఫ్లాటోన్ కమాండర్ వెల్ల వాచమ్ గా గుర్తించామన్నారు. ఇతనిపై 3లక్షల రివార్డు ఉందన్నారు. సంఘటనా స్థలంలో 315 బోర్ రైఫల్, ఒక పౌచ్, మందు గుండు సామాగ్రి, ఇతర రోజువారి సామాగ్రి లభించాయన్నారు. బీజాపూర్ జిల్లాలో ఇప్పటివరకు 112 రోజుల్లో 87 హార్డ్ కోర్ మావోయిస్టులు ఎదురు కాల్పులు జరగగా మృతి చెందారని, 213 అరెస్టు చేశామని, 179 మంది పోయారని తెలిపారు. బస్తరు క్షేత్రంలో గిరిజన ప్రాంతం అభివృద్ధి కోసం, శాంతి స్థాపన కోసం, ఆస్తుల పరిరక్షణ కోసం నిరంతరం ప్రభుత్వం తరపున డి ఆర్ జి, ఎస్ టి ఎఫ్, కోబ్రా, సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్, ఐటిబిపి, సిఎఎఫ్, బస్నార్ ఫైటర్స్, భద్రతా బలగాలు నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. మావోయిస్టుల ఏరి వేతకు నిరంతరం సెర్చింగ్ ఆపరేషన్ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు.

## అన్నింటా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ వరంగల్ సభను విజయ వంతం చేయాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని ఆయన అన్నారు. 27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలని ఆయన కోరారు. రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయిందని, హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండని, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడని ఆరోపించారు. మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని ఆయన అన్నారు. రుణమాఫీ చేస్తామని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వానకాలం రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు.. రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ ఎత్తున రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి



**మోత్కూరు, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** పట్టణంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల తల్లులకు మంగళ వారం యాన్యువల్ డే ను టీచర్లు నిర్వహించారు. అంగన్వాడీలో ప్రీస్కూలు బుక్స్ ప్రకారము ప్రతిరోజు కార్యక్రమాలు చేయించడం,ఆక్టివ్ గా ఉన్న పిల్లలకు త్రీ స్టార్స్ ఇచ్చి అస్మెంట్ కార్డు ఇవ్వడం జరిగిందని,3 సం.రాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్ కు పంపలని,5 సం.రాలు నిండిన పిల్లలను జూన్ నెలలో ప్రైమరీ స్కూలుకు పంపాలని సూపర్ వైజార్ జ్యోతి,ఏఎన్ఎం సైదమ్మ,టీచర్ సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# జిల్లాలో 49 కోట్ల ఉపాధి కూలీ బకాయిలు

- ఉపాధి హామీ పనుల్లో మితిమీరిన అవినీతి
- పనులపై జిల్లా కలెక్టర్ విచారణ చేయాలి
- సమ్మర్ అలవెన్స్ ను పునరుద్ధరించండి
- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధు

**రాజమండ్రి రూరల్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** ఉపాధి భృతిగా ప్రతికూలికి ఏడాదికి రూ 12 వేలు అందించాలని జిల్లా లో జరుగుతున్న ఉపాధి పనులు అవనితీ పై జిల్లా కలెక్టర్ విచారణ చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటిపాక మధు కోరారు. మంగళవారం బీకేఎం యు జిల్లా కమిటీ రూరల్ ప్రాంతం తొర్రేడు కోలమూరు, బొమ్మూరు తదితర ప్రాంతాల్లో ఉపాధి పనులు చేస్తున్న కార్మికుల వద్ద కు వెళ్లి పనుల్లో జరుగుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారు కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్ లు దొంగ మస్టర్ లు వేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జనవరి 20 తేదీ నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు రూ. 49 కోట్లు ఉన్న బకాయిలను చెల్లించాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్న సమ్మర్ అలవెన్స్ 2021 నవంబర్ నుంచి ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీ సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలన్నారు. 100 రోజులు పూర్తి చేసుకున్న ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉపాధి హామీపనులపై విచారణ చేయాలని మన జిల్లాలో ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలకు పాల్పడటం జరిగిందన్నారు. ఇదే అదునుగా చూసుకొని జిల్లాలో 10 మండలాలలో



78 గ్రామాలలో 457 పనులు 2757 మంది కూలీలు పనులు చేసినట్లు పాత పనులు వద్ద ఫోటోలు తీసి ఉపాధి హామీ పథకంలో ఉన్నటువంటి నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టం వెబ్ సైటులో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా మేము కొన్ని గ్రామాలలో మా సంఘం ద్వారా విచారించగా ఎక్కడ పనులు జరగలేదన్నారు. పాత పనుల వద్ద ఫోటోలు తీసి బోగస్ మస్టర్లు వేయడం జరుగుతున్నది, అని మా దృష్టికి రావడం జరిగిందన్నారు. బోగస్ మాస్టర్లు వేసినటువంటి వారి పైన చర్యలు తీసుకొని ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలు జరగకుండా ఉపాధి కూలీల పొట్ట కొట్టకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలు పనులు చేసే చోట మౌళిక వసతులైన మెడికల్ కిట్టు అందుబాటులో వుంచి ఎండ నుండి ఉ పశమనం పొందడానికి నీడ సౌకర్యం, ఒ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని జిల్లా అధికారులకు చూపించారు. ఈ కార్యక్రమలో బీకేఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి తోట లక్ష్మణ్, టి.నాగేశ్వరావు, మరియమ్మ సురేష్ రాజు, అంజులమ్మ తదితరులు హాజరయ్యారు.

# పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**మొవ్వ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కార్మికులకు పని ప్రదేశాల్లో మెడికల్ కిట్లు, మంచినీరు, షామియానా తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని, పనిచేసిన కార్మికులకు సకాలంలో వేతనాలు అందించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు నారాయణరావు డిమాండ్ చేశారు. మంగళవారం మొవ్వ మండలం కాజ పంచాయితీలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కలుసుకొని సమస్యలను అడిగి తెలుసుకోవటం జరిగినది. ఏప్రిల్ మొదటి వారం నుండి ఈ ఆర్థిక సంవత్సరం నందు ఉపాధి హామీ పథకంలో పనులను చేపట్టడం జరిగినది. ఐదు రోజుల క్రితం కాజా గ్రామంలో మట్ట మంగమ్మ అనే మహిళా ఉపాధి కార్మికురాలకు పని ప్రదేశంలో చేతి వేళ్ళకు పలుగు ఘాటు పడి దెబ్బ తగిలిన ప్రథమ చికిత్స చేయలేదని మందు బిళ్ళ కూడా ఇవ్వలేదని కార్మిక రాలు ఆవేదనతో నాయకులకు తెలియజేసి నది. ఈ సంవత్సరం ఇంతవరకు పనిచేస్తున్న ప్రదేశంలో మంచినీళ్లు గాని, మెడికల్ కిట్ గాని, షామియానాలు ఏర్పాటు చేయలేదని, ప్రమాద భీమా సౌకర్యం కూడా లేదని ఆవేదన వెలిబుచ్చారు. కావున ఇప్పటికైనా జిల్లా అధికారులు



జిల్లాలో ఉపాధి హామీ కార్మికుల పని చేస్తున్న ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ కార్మికులకు గత సంవత్సరం కాజ గ్రామంలో ఒక వ్యక్తికి 18 రోజులు మించి పని చూపలేదని, ఈ సంవత్సర అయినా ప్రతి వ్యక్తికి వంద రోజులు పని కల్పించాలని కార్మికులు కోరినారు. ఈ సంవత్సరం మూడు వారాలు నుండి పనిచేస్తున్న ఇంతవరకు ఒక వారం డబ్బులు కూడా రాలేదని అప్పులతో జీవనం కొనసాగిస్తున్నామని, సకాలంలో ఉపాధి పని చేసిన కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ పర్యటనలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొడాలి కరుణాకర్ రావు, కొడాలి శ్రీనివాసరావు, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ లెనిన్ జయంతి

### సిపిఎంఎల్ పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవం

**కోరుకొండ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** కోరుకొండ లోని హరే రామ సమాజంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పి వెంకట నాయుడు అధ్యక్షతన లెనిన్ జయంతి పార్టీ 56 వా ఆవిర్భావ సభ జరిగింది ముందుగా లెనిన్, విప్లవంలో అమరులైన వీరులకు సభ నివాళు లర్పించింది ఈ సభకు ముఖ్య వక్తలుగా హాజరైన పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండవ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భారత దేశంలో విప్లవం లెనిన్ స్ఫూర్తితో పనిచేయడం ద్వారానే విజయవంతం అవుతుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర సంక్షోభంలో పెట్టుబడి ఉందని అన్నారు. పెట్టుబడి ప్రజల సమస్యల పరిష్కారం చేయడం లో విఫలమైందని అన్నారు. కమ్యూనిజమే ప్రజల సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గమని చెప్పారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,హైకోర్టు న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కాముకుడు మానవతావాది లెనిన్ అన్నారు. కార్పొరేట్లు అమానవీయులని అన్నారు. కార్పొరేట్ లు తమ స్వార్థం కోసం కేంద్ర ప్రభుత్వం చేత ఆపరేషన్ కగార్ నిర్వహించి ఆదివాసీలను




సమూలంగా నిర్మూలిస్తున్నారని ఆరోపించారు. తక్షణం ఆపరేషన్ కగారిని నిలిపివేసి ఆదివాసీల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. చతిస్గడ్ అంబుజగడ్ లోయలో శాంతి స్థాపన కోసం మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం చతిస్గడ్ ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. రాజ్యం తన పౌరులను తానే చంపుకోవటం అత్యంత దుర్మార్గం, అప్రాజస్వామికమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఏవి రమణ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జే సత్తిబాబు జిల్లా పంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు.

# సోలార్ మంచి నీటి బోర్లు ఏర్పాటు చేయాలి

### ఏడుగురాళ్లపల్లి సచివాలయం ముందు సిపిఎం ఆందోళన

**చింతూరు, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి పంచాయతీ పరిధిలో గతంలో మంజూరైన వలస ఆదివాసి గ్రామాల సోలార్ మంచినీటి బోర్లను తక్షణమే ఏర్పాటు చేయాలని మౌలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయం వద్ద ఆయా గ్రామాల ప్రజలు ధర్నా నిర్వహించడం జరిగినది. ఏడుగు రాళ్లపల్లి పంచాయతీ పరిధిలో వలస ఆదివాసి గ్రామాలకు గతంలో 8 గ్రామాలకు మంచినీటి సమస్య పరిష్కారానికి సోలార్ మోటర్ మంజూరు అయినట్లుగాను అధికారులు ప్రకటన చేసి గ్రామాల పరిశీలన కూడా జరిగిందని కానీ ఏర్పాటుకు జాప్యం జరగటం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మంజూరు అయిన సోలార్ మంచినీటి బోర్లను ఏర్పాటు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఏడుగురాళ్లపల్లి సచివాలయం వద్ద వలస ఆదివాసి ప్రజానీకంతో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక సమస్యలతో కూడినటువంటి వినతి పత్రాన్ని సచివాలయం సిబ్బందికి అందించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు, మల్లం సుబ్బమ్మ, సవలం కన్నయ్యలు మాట్లాడుతూ ప్రధానంగా వలస ఆదివాసి గ్రామాలకు మంచినీరు,విద్యుత్ రహదారులు, అనేక సమస్యలు ఉన్నాయని సచివాలయం పరిధిలో కూడా ఉపాధి హామీ పనులు కల్పించడం పని జాబు కార్డు ఇవ్వడంలో కూడా జాప్యం జరుగుతుందని వలస ఆదివాసి గ్రామ సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కోరారు. గ్రామాలలో మౌలిక సౌకర్యాలు కల్పించడం చాలా అవసరం అన్ని వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మడివి రాజేష్, సవలం దేశయ్య, కూర గంగయ్య, మడివి హిరమయ్య, రవ్వ జోగయ్య, దేవయ్య నూపా సాయి, ముచ్చిక జోగయ్య మడివి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాచిగూడ కమేళా వద్ద మొండే దార్ల ఆందోళన

### నిబంధనల ప్రకారమే కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారు

### వెటర్నరీ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సద్గుణ దేవి

**కాచిగూడ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి వెటర్నరీ అధికారులు, కాంట్రాక్టర్ వేధింపులను నిరసిస్తూ కాచిగూడ స్లాటర్ హౌస్ కమేళా అసోసియేషన్ ఆధ్వర్యంలో మొండేదార్లు మంగళవారం ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్ రమేష్ కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్మోహన్, హెచ్. రామ్మోహన్, శివకుమార్ నరసింహ తదితరులు పాల్గొని అధికారులు, కమేళా కాంట్రాక్టర్ వైఖరి పై మండిపడ్డారు. తమ తండ్రి తాతల నుండి తాము కాచిగూడ కమేళాలో మేకలను అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నామని మొండేదార్లు తెలిపారు. ప్రస్తుతం కమేళా కాంట్రాక్టర్ గా వ్యవహరిస్తున్న సయ్యద్ బషీర్ హుస్సేన్ చీటికిమాటికి తమను వేధింపులకు గురి చేస్తున్నాడని వారు తెలిపారు. కమేళాలో మేకలు అమ్ముకోవడానికి ఒక్కొక్కరు 20వేల రూపాయలు చెల్లించాలంటూ కాంట్రాక్టర్ డిమాండ్ చేస్తున్నాడని, అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే తమను ఇక్కడ మేకలు అమ్మనివ్వడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కమేలలో మేక కట్ చేయడానికి కాంట్రాక్టర్ తాలూకు మనుషులు 60 రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, నీళ్లు ఇవ్వడంలేదని, పరిసరాలను క్లీనింగ్ చేయడం లేదనివారుఆరోపించారు. ఈ క్రమంలోనే మంగళవారం కమేళాలో ఒకపక్క మేకల అమ్ముతున్న మొండేదార్ సలీం 20 వేలు ఇవ్వలేదని కోపంతో కాంట్రాక్టర్ బషీరుద్దీన్ కమేళా ఇంచార్జ్, వెటర్నరీ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సద్గుణ దేవికి చెప్పి అతనికి చెందిన దాదాపు 20 మేకలను ఎన్ఫోర్స్మెంట్ లారీలో బలవంతంగా తీసుకెళ్లారని వారు ఆరోపించారు. ఈ విషయమై తాము కాచిగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. డాక్టర్ సద్గుణ దేవి, కాంట్రాక్టర్ బషీర్హుస్సేన్వేధింపులకారణంగాతాముమేకలు అమ్ముకోలేక జీవనోపాధిని కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కమేళాయే తమకు బతుకు దెరువు కల్పిస్తుందని, తాము ఇక్కడ మేకలు అమ్ముకోకపోతే తమ కుటుంబాలు పస్తులు ఉండాల్సి వస్తుందని వారు తెలిపారు. ఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి బషీర్ హుస్సేన్ కాంట్రాక్ట్ ను వెంటనే తొలగించాలని, కాంట్రాక్టర్ మాట విని తమను వేధిస్తున్న డాక్టర్ సద్గుణ దేవిపై చర్యలు తీసుకోవాలని మొండేదారులు డిమాండ్ చేశారు. కాచిగూడ కమేళా నిర్వహణ బాధ్యతనుకాంట్రాక్టర్సయ్యద్ బషీర్ హుస్సేన్ కు అప్పగించడం జరిగిందని జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వై. సద్గుణ దేవి ఈ సందర్భంగా వివరించారు. ఈ స్లాటర్ హౌజ్ లో జీవాలను పెట్టుకోవడానికి సంబంధించి మొండేదారులు కాంట్రాక్టర్ తో అగ్రిమెంట్ రాసుకోవాలనిచెప్పారు. అగ్రిమెంట్ ప్రకారం నడుస్తుందన్నారు. ఒక మేక, గొర్రెను కోయడానికి ఫీజు రూ.40, లైరేజ్ ఫీజు రూ.20 ఇవ్వాలని తెలిపారు. జీహెచ్ఎంసీకౌన్సిల్ఆమోదంతోనే ఇవి నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ కు వచ్చే మే 6వ తేదీ వరకు సమయం ఉందని, ఆ తర్వాత నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. జూన్ 6వ తేదీ నుంచి కొత్త కాంట్రాక్టర్ వస్తారని వెల్లడించారు. నిబంధనల ప్రకారమే కాంట్రాక్టర్ నడుచుకుంటున్నారని ఆమె వివరించారు.

## ధర్మారంలో ఇంటర్ విద్యార్థుల ప్రతిభ



**ధర్మపురి, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** ఇంటర్ మొదటి,ద్వితీయ సంవత్సర వార్షిక ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం విడుదల చేశారు. ఫలితాలలో ధర్మారం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల,ఆదర్శ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ధర్మారం గురుకుల జూనియర్ కళాశాల(బాలురు) విద్యార్థులు ఇంటర్ అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ కె. విద్య సాగర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 42 శాతం ద్వితీయ సంవత్సరంలో 57 శాతం సాధించారని ప్రిన్సిపల్ అనంత రామకృష్ణ తెలిపారు. ఆదర్శ కళాశాల విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 57 శాతం ద్వితీయ సంవత్సరంలో 84 శాతం సాధించారని ప్రిన్సిపల్ రాజ్ కుమార్ తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు అభినందించారు.

## నందివర్గం గ్రామంలో పర్యటించిన మంత్రి

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** బనగానపల్లె మండలంలోని నందివర్గం గ్రామంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మంగళవారం నాడు పర్యటించారు. గ్రామంలో ఉన్న 75 మంది చేనేత కార్మికులకు 25 లక్షలు విలువ చేసే చేనేత మగ్గాలను లబ్ధిదారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పంపిణీ చేశారు. గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలోనే చేనేత కార్మికులకు న్యాయం జరుగుతున్నదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు లంచ్ బ్యాగ్స్ అందజేత



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** మణికొండ మండల పరిషత్ పాఠశాలలోని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఖాజాగూడ ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల సహకారంతో 120 లంచ్ బాక్స్ బ్యాగ్స్, టోపీలు,పెన్నులు అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కుమార్, లక్ష్మీశ్రీ,నాయకులు శ్రవణ్ కుమార్, విజయ్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెట్లను తొలగించిన విద్యుత్ అధికారులు



**మధిర, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రోజు నాణ్యమైన విద్యుత్ ని వినియోగ దారులకు నిరంతరం సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే,అయితే పల్లె పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ లైన్లను అక్కడక్కడ చెట్లు వేపుగా పెరిగి విద్యుత్ సరఫరాకి అంతరాయం కలిగించడమే కాకుండా, ఇండ్ల మధ్యలో చెట్లు అయితే గాలి వానలకి ఇంటి మీద పడి ఆర్థిక నష్టాన్ని కలిగించే ఘటనలు మనం ఎన్నో చూస్తున్నాం. మండల పరిధి దెందుకూరు శ్రీరామ్ నగర్ కాలనీలో మనవర్తి రామారావు ఇంటి సమీపంలో చెట్లు పెరిగి విద్యుత్ సరఫరాకి అంతరాయం కలిగిస్తూ, గాలి వానలకి ఇంటి మీద పడే ప్రమాదం ఉందని గ్రహించిన రైతు మనవర్తి రామారావు రూరల్ ఏఈ ఎస్.మైధిలికి పెరిగిన చెట్లతో ప్రమాదాన్ని వివరించడంతో వెంటనే స్పందించి తన సిబ్బందితో చెట్లను మంగళవారం తొలగించడం జరిగింది. దీంతో ఆ ప్రాంత రైతులు కాలనీవాసులు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలి



**బాలాపూర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కాలయాపన చేయకుండా త్వరితగతిన ఇళ్లు కేటాయించి వారికి అప్పగించాలని మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పీఎం ఆవాస్ యోజన పథకం, రాష్ట్ర ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మీర్పేట్ 27 డివిజన్ లో వార్డు ఆఫీసర్ సాయికిరణ్, స్పెషల్ ఆఫీసర్ మాజీ స్థానిక కార్పొరేటర్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతిచారి ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వ పథకాలన్నీ ప్రభుత్వం నెరవేర్చాలని, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం చేసిన మోసాలను వివరించి ప్రజలే ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేవిధంగా తెలియజేస్తామని అన్నారు.



పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం (పాదగయ క్షేత్రం) ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ మంగళవారం రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ని రాజమండ్రి కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఈవో పురుహూతికా అమ్మవారి చిత్రపటాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి బహూకరించి స్వామి వారి ప్రసాదం అందజేయడం జరిగింది.

*-రాజమండ్రి, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):*

# తోపుడు బండితో రెండు లక్షల కిలోమీటర్ల పాదయాత్ర

### హిందూ ధర్మ పరిరక్షణ కోసంసాహసం చేస్తున్న రాజస్థాన్ యువకుడు బలరాంపూరి

### సత్కరించి ఆతిథ్యం అందించిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల




**గండేపల్లి, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** రాజస్థాన్ నుంచి చార్ధామ్ యాత్ర నాలుగు చక్రాల తోపుడు బండితో రాజస్థాన్ కు చెందిన బలరాంపూరి అనే 33 సంవత్సరాల యువకుడు పాదయాత్ర ప్రారంభించి రెండు సంవత్సరాలుగా పాదయాత్ర చేసుకుంటూ జగ్గంపేట చేరుకున్న ఆయనకు తన స్వాగతం పలికి వారిని ఘనంగా సత్కరించి ఆతిథ్యం అందించిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి అనంతరం వారిని వైద్య పరీక్షలు చేయించి వారి ఆరోగ్య సమస్యలను కూడా పరిష్కరించారు. ఈ సందర్భంగా బలరాంపూరి మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రం నుంచి మొదలుపెట్టి నా చార్ధామ్ యాత్ర వచ్చే నెల ఏడో తారీఖు రెండు సంవత్సరాలు పూర్తవుతుందని ఆయన తెలియజేశారు. జగ్గంపేటలో నాగేంద్ర చౌదరి మాలాంటి వారికి ఆతిథ్యం అందిస్తున్నారనితెలిసిందని, జగ్గంపేట చేరుకున్న నాకు ఘన స్వాగతం పలికి సత్కరించి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు నేను ఉండడానికి అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. ఈరోజు అంతా ఇక్కడ ఉండి రేపు ఉదయం మళ్ళీ ప్రయాణం కొనసాగిస్తాను అని తెలియజేశారు. చార్ధామ్ యాత్ర తోపాటు పాకిస్తాన్ లో ఉన్నటువంటి హిందూ దేవాలయాలు చైనాలో ఉన్నటువంటి హిందూ దేవాలయాలు నేపాల్ లో ఉన్నటువంటి హిందూ దేవాలయాలు కూడా దర్శనం చేసుకుంటానని మొత్తంగా రెండు లక్షల కిలోమీటర్లు ప్రయాణం కొనసాగుతుంది అని తెలియజేశారు .ఇది ఎన్ని రోజులు పడుతుంది అనేది నా చేతిలో లేదు అని భగవంతుడు ఎన్ని రోజుల్లో చేస్తే అన్ని రోజులు పాదయాత్ర చేసుకుంటూ ఈ బండి తోసుకుంటూ అన్ని దేశాలు తిరిగి హిందూ దేవాలయం దర్శనం చేసుకుని ధర్మ రక్షణ కోసం హిందూ ధర్మం కోసం ప్రచారం చేస్తాను అని తెలియజేశారు. ముఖ్యంగా నా ప్రధాన డిమాండ్ గోవును జాతీయ జంతువుగా, ప్రతి రాష్ట్ర జంతువుగా ప్రకటించాలని నినాదాలు నా బండి పై రాయించుకుని ప్రయాణం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగేంద్ర చౌదరి. జితేంద్ర పురోహిత్, రెడ్డి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ లో అంగన్వాడి పోషణ పక్షం

### అంగన్వాడీలకు అన్ని వసతులు కల్పిస్తాం

### జాయింట్ కలెక్టర్ రాధిక గుప్తా




**మేడ్చల్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నపిల్లలకు వారి బంగారు భవిష్యత్తుకు అంగన్వాడి సెంటర్లు పునాది లాంటిదని అన్నారు. వారికి కావలసిన పౌష్టిక ఆహారాన్ని అందించినప్పుడే మంచి తెలివిని సంపాదించుకుంటారని తెలిపారు. రాష్ట్రంలోనే జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్లను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతూ, అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం 15 రోజులపాటు నిర్వహిస్తూ ప్రతి అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమాల ద్వారా గర్భవతులు, బాలింతలు, తక్కువ బరువు గల పిల్లలకు గృహ సందర్శనల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి మెడికల్ స్క్రీనింగ్, మెడికేషన్ చేయటం తద్వారా పిల్లల తల్లిదండ్రులకు న్యూట్రిషన్ ఫుడ్ ప్రాముఖ్యతను వివరించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి లలో లభించే బాలామృతం ఎంతో పోషక విలువలను కలిగి ఉంటుందని పిల్లలకి అది తినిపించడం ద్వారా మంచి శక్తిమంతులుగా తయారవుతారని తెలిపారు. అంగన్వాడి ద్వారా ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకి బాలామృతం ప్లస్,16 గుడ్లను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ద్వారా వారికి అవసరమైన పుస్తకాలను అందించి కథలు చెప్పించడం, యాక్టివిటీస్ చేయించడం, ఇలాంటి మెలకువలను నేర్పించి మంచి తెలివిమంతులుగా తయారు చేయడమే ప్రధాన ఉద్దేశంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో కాంతమ్మ, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మండల విద్యాధికారి రంగాచారి, ఎంపీడీవో వసంత లక్ష్మి, వైద్యులు రీతు, పూజ, సిడిపిఓ శారద, ఏ సి డి పి ఓ స్వర్ణలత, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, బాలింతలు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీఎంబి రహదారి వెడల్పునకు సహకరించండి

### కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



నాచారం, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్): నాచారం ప్రధాన రహదారిలో ఐ.ఐ.సి.టి ఇన్స్టిట్యూట్, ఐ.ఐ.సి.టి క్వాటర్స్ వద్ద బాటల్ నెక్కుగా ఉన్న రోడ్డును వెడల్పు చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సమస్యపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రికి వివరంగా తెలియజేయడం జరిగిందన్నారు. ప్రధానంగా నాచారంలో పెద్ద పెద్ద స్కూల్లు అనేకం ఉండడం ఇదే కాకుండా చర్లపల్లి కొత్త రైల్వే స్టేషన్ కు వెళ్లే దారి కూడా ఇదే కావడం వల్ల నిత్యం ఈ ప్రధాన రహదారిపై వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.ఇది కాకుండా ఎన్ ఎఫ్ సి, ఈ సి ఐ ఎల్ కంపెనీలకు వెళ్లేవారు కూడా ఇదే దారి గుండా వెళుతుంటారు ఇది కాకుండా ఐ.ఓ. సి.ఎల్, బి.పి.సి.ఎల్ కంపెనీల అనేక పెట్రోల్ డీజిల్ ట్యాంకర్లు ఇదే దారి గుండా వెళ్తుంటారని తెలియజేయడం జరిగింది. నాచారం నుండి హబ్సిగూడ వెళ్లే వారికి కాంపౌండ్ వాల్ ప్రారంభమయ్యే వరకు సునాయాసంగా వచ్చిన ఐఐసిటి కాంపౌండ్ వాల్ నుండి హబ్సిగూడ వరకు వెళ్లడానికి కనీసం 15 నిమిషాలు పడుతుందని వివరించారు. సమస్యను విన్న కేంద్రమంత్రి తప్పకుండా రోడ్డు వెడల్పుకు సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి, ఐఐసిటి శ్రీనివాస్ రెడ్డి, సీసీఎంబి డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజ్ లేకుండా.. రాజీవ్ యువ వికాస్ రుణాలు అందించాలి

### పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ వర్తింప జేయాలి

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్




హనుమకొండ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ప్రకారంగా దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయాస్తంను ప్రవేశపెట్టి ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలను అందిస్తామనే ఎన్నికల హామీ హామీగానే మిగిలిపోయిందని, వెంటనే యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హసన్పర్తి మండలంలోని వంగపహాడ్ గ్రామంలో డిబిఎఫ్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ వరంగల్ మహానగర మున్సిపాలిటీ విస్తరణలో భాగంగా మండలంలో అనేక గ్రామాలు విలీనం కావడం మూలంగా గ్రామాలలో ఉన్న కూలీ కుటుంబాలు రోడ్డున పడ్డాయాని, ఉపాధి హామీ పని నడవక చాలా సంవత్సరాలు గడుస్తున్నా,కూలీల హక్కులపై మాట్లాడే పాలకుడు కరువయ్యారన్నారు. పట్టణ ప్రాంత కూలీ కుటుంబాలకు ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. విలీన గ్రామాల రైతులకు భూ భారతిలో సాధబైనామా కోసం దరఖాస్తు పక్రియను కొనసాగించా లన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని, బ్యాంక్ లింకెజ్ లేకుండా దరఖాస్తుదారులందరికి రుణాలు అందించాలని, మండలంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి కుటుంబాలు రుణాలను సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ శాఖ గత 10 సంవత్సరాలుగా నిధులు విడుదల చేయకుండ,యాక్షన్ ప్లాన్ చేయకుండా నిర్లక్ష్యం చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటిని చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మండల అధ్యక్షులు, జిల్లా గౌరవ అధ్యక్షులు పసుల దాసు,మండల ఉపాధ్యక్షులు దోమ కొమురయ్య, నాయకులు చిలువేరు స్వామి, రాజు,అనంద్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు

- ఏఐటియుసి పోరాటం
- మే 28న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి
- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, ఇందులో భాగంగానే మే 28న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు పిలుపునిచ్చారు. 2 వ రోజు మహాసభను ఆయన ప్రారంభించి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పోరాట కార్యక్రమాలను రూపొందించుకొని బలమైన పోరాటాలు నిర్వహించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు లేక అవస్థలు పడుతున్న కార్మిక వర్గం,ఆసమస్యల పరిష్కారం కోసం పోరుబాట పట్టాలని ఆయన తెలిపారు. ఈ సభలో ఏఐపియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉద్యనిరత్నాకర్ రావు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు జిల్లా అధ్యక్షుడు కే.రామస్వామి జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు సామిడి శేఖర్ రెడ్డి దత్తు నాయక్ జిల్లా కార్యదర్శి కే.చందు యాదవ్ ఎస్.మల్లేష్ వడ్ల సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షుడు హరిషిన్ నాయక్ కన్య గారి నరసింహారెడ్డి దాసరి ప్రసాద్ నర్రగిరి అన్నపు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్లు ఎల్ఆర్ఎస్ పై..

# కలెక్టర్ లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్




**శామీర్పేట, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చందుర్తి మండలం నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్ అదనపు కలెక్టర్లు రాధికా గుప్త విజయేందర్ రెడ్డి సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

### మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



**వరంగల్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** వరంగల్ తూర్పు నియోజకవర్గం అరులైన వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్రూమ్ అందేలా కృషి చేస్తాననని మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. మంగళవారం తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టులు తమ హక్కుల కోసం గత తొమ్మిది రోజులుగా చేస్తున్న దీక్షలో భాగంగా ఆయనను కలిసి వినతిపత్రం తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల లిస్ట్ అందజేశారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ ను కలిసి డబుల్ బెడ్రూమ్స్ సమస్యతో పాటు ఇతర సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ డబుల్ బెడ్రూమ్స్ విషయంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో స్వయంగా ఫోన్లో మాట్లాడినట్టు తెలిపారు. ప్రభుత్వంతో మాట్లాడి వీలైనంత త్వరగా అర్హులైన జర్నలిస్టులకు డబ్బులు వచ్చేలా కృషి చేస్తానని అప్పటివరకు సమయమనం పాటించాలని సూచించారు. డబుల్ బెడ్రూమ్స్ విషయంలో స్పష్టత వచ్చే వరకు నిరాహార దీక్షలతో పాటు పలు రకాల నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా జర్నలిస్ట్ నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్లకు అతీతంగా వరంగల్ తూర్పు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రచ్చపల్లి ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

### హాజరైన జిల్లా విద్యాధికారి మాధవి దేశ్ పాండే





**ధర్మపురి, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం రచ్చపల్లి ప్రాథమిక పాఠశాల అందరికీ ఆదర్శమని ఈ పాఠశాలలో చక్కని విద్యాభ్యాసాన్ని అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించిన జిల్లా విద్యాధికారి మాధవి దేశ్ పాండే అన్నారు.సోమవారం అర్ధ రాత్రి వరకు కొనసాగిన పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని అనుభవము, అర్హత,అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నారని తెలిపారు.ఈ సంవత్సరం నిర్వహించిన ఎఫ్. ఎల్. ఎన్ కార్యక్రమంలో రచ్చపల్లి పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో అగ్రస్థానాన్ని అగ్రస్థానాన్ని పొందారని అన్నారు.ఇక్కడ ప్రధానోపాధ్యాయులు ఒక గొప్ప ఛాలెంజ్ విసిరారని ప్రైవేటు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులతో రచ్చపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పోటీ పెడితే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకన్నా ప్రైవేట్ లో చదివే విద్యార్థులు ఏ అంశంలోనైనా గెలిస్తే 500 రూపాయలు ఇస్తామని ఒకవేళ ప్రైవేట్ లో చదువుతున్న విద్యార్థులు ఓడిపోతే రచ్చ పల్లి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని సవాలు విసిరారన్నారు. ఇక్కడి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పడుతున్న శ్రమకు ఈ ఛాలెంజ్ నిదర్శనం అన్నారు. వీరి శ్రమ ఫలించి రాష్ట్ర స్థాయిలో గర్తింపు పొందటం మన పెద్దపల్లి జిల్లాకు గర్వకారణమని కొనియాడారు.ఈ సందర్భంగా మాధవి పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని శాలువా మెమంటోలతో ఘనంగాసత్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు చక్కని సహకారం అందిస్తున్నారని తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి నూతి మల్లన్న వాఖ్యాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనాచార్యులు,ఏఏపీసీ చైర్ పర్సన్ తాళ్ల పెల్లి ప్రమీల, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి,రచ్చపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగుల రామన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం సముద్రాల సంపత్ కల్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




కానిస్టేబుల్ నుండి నుండి ఎం.మోజేస్,హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఎస్పీ ప్రధాన కార్యాలయంలో కలవడం జరిగింది. ఎస్పీ ప్రమోషన్ పొందిన మోజస్ కి హెడ్ కానిస్టేబుల్ పట్టీలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఎంతో ఉత్సాహానిస్తుందని, దాంతోపాటు బాధ్యతను కూడా పెంచుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి. రియాజ్ హూల్ హక్ పాల్గొన్నారు.

*-నారాయణపేట, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):*

## ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

### మొక్కలు నాటిన డీహెచ్ ఏటీ ఛైర్మన్ ఎం.వేదకుమార్




**హైదరాబాద్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** పర్యావరణ నిర్వహణ పట్ల నిబద్ధతను ప్రదర్శించేలా ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని మంగళవారం హిమాయత్ నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ చీఫ్ పాట్రన్, డెక్కన్ హెరిటేజ్ అకడమిక్ ట్రస్ట్(డీహెచ్ ఏటీ) ఛైర్మన్ ఎం.వేదకుమార్ హాజరై పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. 'ప్లాస్టిక్ ఫ్రీ జోన్' హోదాను నొక్కి చెప్పారు. పర్యావరణ సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి 1970న యునైటెడ్ స్టేట్స్‌లో మొదటిసారి సెనేటర్ గేలార్డ్ నెల్సన్ జరుపుకున్నారని తెలిపారు. ప్రస్తుతం 190కి పైగా దేశాలలో ఈ వేడుకలు జరుపుకుంటున్నారని చెప్పారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద పౌర ఉత్సవాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడం, వాతావరణ మార్పు, వ్యర్థాల తగ్గింపు, మొక్కల సంరక్షణపై దృష్టి సారించడం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ రేఖా రావు, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ ఫాతిమా ఖాజిమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ ఆధునికీకరణ వేగంగా పూర్తి చేయండి

### ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

### ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి





**ఖమ్మం, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం పరిశీలించారు. స్టేషన్ లోపల కొత్తగా చేపట్టిన ఎస్కులేటర్ల నిర్మాణ పనుల పురోగతిని.. ఎస్ఎస్ఈ అఖిల్, సీసీఐ ఎండీ.జావిద్, ఇతర రైల్వే అధికారులు మోహన్ కుమార్, అనిల్ కుమార్ తదితరులను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం కదా.. జాప్యం చేయకండి గతంలో తాను తనిఖీ చేశానని, మార్చి కల్లా పూర్తి చేస్తామని అప్పుడు మాటిచ్చారని.. ఇంకా ఎందుకు పూర్తి కాలేదని ఎంపీ.రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. దూర ప్రాంతాలకు వెళ్లే.. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని, అసౌకర్యం కలగనివ్వొద్దని అన్నారు. ఎస్కులేటర్, ఇతర నిర్మాణ పనులను పరిశీలించారు. ఎండాకాలం కావడంతో.. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయని, స్టేషన్ లోపల నిర్మాణాలతో ప్రయాణికులు వేచి ఉండేందుకు అసౌకర్యం చెందుతుంటారని, జాప్యం లేకుండా.. వేగంగా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు,ఐఎన్టీయూ సీ నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



**సైనిక్ పురి, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** కాప్రా శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ నూతన ధర్మకర్తల పర్యవేక్షణ లో ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం స్వామీ వారికీ సుప్రభాత సేవ, వేదపారాయణం, శ్రీ లక్ష్మీ సుదర్శన హోవనం అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్ల కళ్యాణోత్సవం కాప్రా పుర నాయకులు, ప్రజలు, భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా జరిగింది. ఆలయ నూతన ధర్మకర్తలు, ఈ.వో. కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించడం జరిగినది. అనంతరం అన్న ప్రసాదవితరణ జరిగినది. ఈ వేడుకలో కాప్రా మండల తహసీల్దార్ పి.సుచరిత, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంనూతన ధర్మకర్తల మండలి సభ్యులు పడమటి మల్లారెడ్డి, పి.బాబురావు, జి.సత్యనారాయణ, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, పి.వినోద్ కుమార్, ఆలయ క్లర్క్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, టి శ్రీ హరి, నాగరాజు,శివకుమార్, ప్రదీప్, అలీ, ముస్తఫా, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఆకుల సంతోష్, మనోజ్, అజీజ్,కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి.అరుణ్ కిరణ్, డి అజయ్, విజయ్,అభి, గౌతమ్, వినయ్, స్థానిక పెద్దలు నాయకులు అంజయ్య గౌడ్, కే కుమార్, ఎన్ మహేష్, జి సత్యనారాయణ, జి.సత్తయ్య,దశరథ్, ఎన్ కుమార్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి హయాంలో.. చంద్రగిరిలో అవినీతి రాజ్యమేలింది

- దమ్ముంటే ఎమ్మెల్యే పులివర్తి పై అవినీతి ఆరోపణలను నిరూపించండి
- ఆరోపణలపై కాణిపాకంలో ప్రమాణక సిద్ధమా..!



**తిరుపతి, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** చంద్రగిరి అభివృద్ధిని పక్కనపెట్టి. మట్టి ఇసుక, ఎర్రచందనం, భూకబ్జాల అవినీతి పలన సాగించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు అవినీతి ఆరోపణలు చేయడం తగదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి నాయకులు ఖండించారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాఘవ కన్స్ట్రక్షన్ పేరుతో డూప్లికేట్ బిల్లులతో గ్రావెల్ దోచుకుంది మీరు కాదా అని పేర్కొన్నారు. నెనూరు వద్ద మట్టి మాఫియా పాల్పడినప్పుడు ఆ చెరువు తూములు కూడా ధ్వంసం చేసి మట్టిని తలలించి అమ్ముకునింది మీరే కాదా అని గుర్తు చేశారు. గత పది ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా మీ హయాంలోనే నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలిం దని విమర్శించారు. మీరు చేసిన అవినీతి వల్ల చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో 30 ఏళ్ల వెనక్కి వెళ్లిందని గుర్తు చేశారు.నీతి నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే పులివర్తి నాని పై అభండాలు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇలాంటివి మరలా పునరావృతమైతే తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. చెవిరెడ్డి, నీకు దమ్ముంటే ఎమ్మెల్యే నాని పై చేస్తున్న అవినీతి ఆరోపణలను నిరూపించాలని టిడిపి నాయకులు సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీ చంద్ర నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కొట్టే ధనంజయ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సి. రామాపురం గ్రాముల లెక్క దాఖలలో సర్వేనెంబర్ 95 లో సుమారు 18 ఎకరాలు రైతుల భూమిని లాక్కుంది మీరు కాదా అని ప్రశ్నించారు. భూమి ఇసుక మట్టి మాఫియాకు మారుపేరుగా నిలిచింది మీ కుటుంబమే అందుకు తగిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయని చెప్పారు. కాణిపాకం లో ప్రమాణానికి మేము సిద్ధంగా ఉన్నామని మీరు సిద్ధమేనా అని చెవిరెడ్డికి సవాలు విసిరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్, ముని రామిరెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి, తాటి రెడ్డి వెంకటేష్ రెడ్డి, ముద్దుకృష్ణారెడ్డి, బండారు ధనంజయులు, మోహన్ రెడ్డి, బాల ప్రసాద్ పాల్గొన్నారు.

## మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**సిద్దిపేట, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలకు కళ్లెం వేయవలసింది పోయి దూకుడు మొదలు పెట్టిందని ఎద్దేవా చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ డబుల్ బెడ్ రూమ్ హనుమాన్ దేవాలయ ఆవరణలో సిఐటియు కొండపాక మండల విస్తృత సమావేశం నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా కాముని గోపాల స్వామి హాజరై మాట్లాడుతూ ఈ సార్వత్రిక సమ్మెను తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గలన్ని వచ్చు మే నెల 20న జరిగే సమ్మెను సమన్వయముతో, సంఘటిత, అసంఘటిత కార్మికులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల మూలంగా నిత్యవసర సరుకుల ధరలు కార్మిక పేద ప్రజల జీవితాలను అతలకు తలం చేస్తున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగే విదంగా నేడు ముప్పు వాటిలిందన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగవ లేబర్ కోడులను అమల్లోకి తెచ్చిందన్నారు. చట్ట విరుద్ధమైన 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో 2025 మే 20న దేశవ్యాప్త సమ్మెలో రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జాలిగామా ప్రభాకర్ సిఐటియు మండల కన్వీనర్ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్, హమాలీ కార్మికులు,వివిధ ప్రజా సంఘాల కార్మికులు ఆరుట్ల నర్సింలు, కొమ్ము నర్సింలు పల్లె శ్రీనివాస్ కొమ్ము ఆంజనేయులు ఎర్రబోయిన కనకయ్య, జంగిటి కనకయ్య రోడ్డ శ్రీనివాస్ గొడుగు నారాయణ దాసరి రాజు ఆంజనేయులు యాదయ్య బర్మ యాదయ్య అసలు కనకయ్య దబ్బేటా పరుశురాములు వెంకటయ్య జాలిగామ లక్ష్మి మల్లమారి నరసవ్వ పసుల రజిత ప్రమీల లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం కార్పొరేషన్... గెజిట్ జారీ చేసిన రాష్ట్ర గవర్నర్

### హర్షం వ్యక్తం చేస్తున్న కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు

### ఎమ్మెల్యే కూనంనేనికి అభినందనల వెల్లువ



**కొత్తగూడెం, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం,పాల్వంచ మున్సిపాలిటీలు, సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం,ల సుజాతనగర్, నర్సింహసాగర్, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలను కలుపుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కృషి తుది అంకానికి చేరింది.ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆమోద తీర్మానం చేసిన చేసింది. ఈ తీర్మానంపై రాష్ట్ర గవర్నర్ మంగళవారం గెజిట్ జారీచేశారు. గెజిట్ జారీతో దాదాపు కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయినట్లే, త్వరలో ప్రభుత్వం నుంచి జివో జారీ కానుంది.కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుపై గెజిట్ జారీ కావడంతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటి రెడ్డికి,రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు, ఇతర అధికారులకు కూనంనేని ధన్యవాదాలు తెలిపారు.కార్పొరేషన్ ఏర్పాటుకు యెనలేని కృషి చేసిన కూనంనేని సాంబశివరావుకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అభినందనలు తెలిపారు.

## చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

### శిశు వైద్య నిపుణులు డాక్టర్ సాధన



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** అధిక ఎండలు కొనసాగుతున్న తరుణంలో చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారుల ఆరోగ్యం విషయంలో అత్యంత ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని చిన్నారుల వైద్య నిపుణులు డాక్టర్ సాధన స్పష్టం చేశారు. చిన్నారులకు ఎండాకాలంలో సంక్రమించే తదితర వ్యాధులలో ఫుడ్ పాయిజన్ ఒకటని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో చిన్నారుల వైద్య విభాగంలో నవజాత శిశు వులకు, చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. అదేవిధంగా వివిధ వైద్య విభాగాలలో వివిధ వైద్య నిపుణులు అనారోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉంది కావున, ఉదయం వండిన ఆహార పదార్థాలు రాత్రిపూట భోజనానికి ఉపయోగకరంగా ఉండదని వివరించారు. నిలువ ఉన్న ఆహార పదార్థాలలో బ్యాక్టీరియా ప్రవేశిస్తుందన్నారు. బ్యాక్టీరియా ప్రభావం వలను ఆహారం విషపూరితమవుతుందని వివరించారు. ఆ ఆహారం ఆరోగ్యానికి హానికరంగా మారుతుందని అన్నారు. అలాంటి ఆహారం భుజించడం మూలాన అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. చిన్నారులు చిరుతిళ్లు తినకుండా తల్లితండ్రులు చూసుకోవాలని సూచించారు. ఫాస్ట్ ఫుడ్, బేకరీ ఆహార పదార్థాలు చిన్నారులకు తినపించకుండా ఉండడమే శ్రేయస్కరమని హితవు పలికారు. ఫుడ్ పాయిజన్ లక్షణాలు తెలిపారు. వాంతులు, విరోచనాలు,జ్వరం, నీరసంగా అనిపించడం, కడుపునొప్పి, తదితర లక్షణాలు తెలిపారు. వండిన ఆహారాన్ని అధిక సమయం నిల్వ ఉంచడం, కలుషిత ఆహారం భుజించడం మూలాన, అపరిశుభ్రత వాతావరణం లో వంటలు చేయడం, తదితర కారణాలు తెలిపారు. పైన సూచించిన అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించి వైద్య సేవలు పొందడం శ్రేయస్కరం అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ప్రాణాంతకం అయ్యే పరిస్థితి దాపురిస్తుందని సూచించారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు వెల్లడించారు. ఏపూటకు వండిన ఆహారం ఆ పూటనే భుజించడం ఉత్తమం అన్నారు. వంటగదిని పరిశుభ్రమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా, సమతుల్యంగా చిన్నారులకు అందించాలని పునరుద్ఘాటించారు. నూనెతో తయారుచేసే ఆహార పదార్థాలను తగ్గించాలన్నారు. కాలానుగుణంగా లభించే పండ్లు తినిపించాలని వెల్లడించారు. చిన్నారులకు ఆరోగ్య వాతావరణం లో ఉంచి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి చిన్నారులందర్ని ఆరోగ్యంగా ఉంచడానికి తల్లిదండ్రులు కృషి చేస్తారని ఆకాంక్షించారు.

## సంఘ సభ్యత్వం తీసుకొని కుటుంబ భరోసా పొందండి

### ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె హుస్సేన్




**డోర్నకల్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె హుస్సేన్ ఆధ్వర్యంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కుటుంబ భరోసా కల్పించడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో సభ్యత్వం లేని ప్రతి సభ్యుడు సభ్యత్వం తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ సంఘ కార్యవర్గ సభ్యుడు బానోత్ మోతిలాల్ మండల ఫోటోగ్రాఫర్ కొలిపాక సాయికుమార్ కోరారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని యామిని డిజిటల్ స్టూడియోలో మాట్లాడుతూ ఫోటోగ్రఫీ ఒక మధురమైన కల నేటి యువత ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగాలు లేక ఫోటోగ్రఫీ రంగాన్ని వృత్తిగా జీవనం సాగిస్తున్నారు. నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు సుభాష్ గతంలో సభ్యత్వం ఐదు వేలు ఉండగా నూతన జిల్లా కమిటీ మూడు వేలకే లైఫ్ సభ్యత్వం ఇస్తున్నారు. సభ్యత్వంలేని ప్రతి ఫోటోగ్రాఫర్ సభ్యత్వం తీసుకొని కుటుంబ భరోసా పొందాలని ఈనెల 30వ తారీకు చివరి గడువు ఉంటుందని డోర్నకల్ మండల ఫోటోగ్రాఫర్లు సభ్యత్వం లేని వారు తప్పనిసరిగా సభ్యత్వం తీసుకొని మన తర్వాత భరోసా పొందాలని సాయికుమార్ మోతిలాల్ కోరారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన ఉపేందర్. రేపాకుల రామ కృష్ణ పాష పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే కార్మికుల పోరాటం

### రాష్ట్ర భవన నిర్మాణ సంఘం ప్రధాన కార్యదర్శి తోట్ల పర్శరాములు



**సిద్దిపేట, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఈ నెల 25న హైదరాబాద్ లోనీ బి ఎన్ ఆర్ కే ఎస్ కమ్యూనిటీ హాల్ లొ నిర్వహించనున్నట్లు మంగళవారం తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ సంఘం ప్రధాన కార్యదర్శి తోట్ల పర్శరాములు తెలిపారు. ఈ సందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు తంబు విధానాన్ని తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని ఇబ్బందుల పాలు చేస్తుందని, తంబు విధానాన్ని ఉపసంరించుకొని, సంక్షేమ బోర్డుకు సాంకేతిక లోపాలు తలెత్తకుండ చూడాలని అన్నారు. సాంకేతిక లోపాలా వల్ల కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు 60 సంవత్సరాల నిండిన భవన నిర్మాణ కార్మికులకు ప్రతీ నెలా రూ. 5 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 60 సంవత్సరాలు నిండిన వయోజనులకు ఉన్న కార్మిక లేబర్ కార్డును తొలగించకూడదని అట్టి కార్డు జీవిత కాలం పనిచేసేలా ఉంచాలని డిమాండ్ చేశారు .కేంద్ర ప్రభుత్వం కార్మికులపై కక్ష సాదిపులకు పాల్పడుతూ చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. తెలంగాణలొ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పదిహేను నెలలు అవుతున్న భవన నిర్మాణ రంగాల కార్మికులను పట్టించుకోవడం లేదని తెలిపారు. భవన నిర్మాణ రంగాల కార్మికుల పిల్లలకు పై చదువులను కొనసాగించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖ బోర్డుకు చైర్మన్ లేకపోవడం వల్ల కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రమాద వశాత్తు చనిపోయిన కార్మికుల కుటుంబాలకు డబ్బులు రావడం లేదని తెలిపారు. కార్మికుల పిల్లల పెండ్లిలు చేస్తే ఆ డబ్బులు రావడం లేదని తెలిపారు. కార్మికుల కార్డులు రెన్యువల్ చేయడం లేదు, కొత్త కార్డులు జారి చేయడంలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇట్టి విషయంలో కార్మిక కమిషనర్ ను కలిసి ఎన్నోసార్లు భవన నిర్మాణ కార్మికుల బాధలను కమిషనర్ కు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేదని ఏద్దేవా చేశారు. రాష్టంలో కార్మిక శాఖ మంత్రిని, నియమించక పోవడంతో కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## కేంద్ర మంత్రి హామీతో దీక్షను విరమించిన సిద్దేశ్వర పటేల్

### నిమ్మరసం ఇచ్చిన ఎంపీ సంజయ్ సింగ్, ఆళ్ల రామకృష్ణ, తీన్మార్ మల్లన్న




**హైదరాబాద్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్లో బిల్లు పెట్టి 9వ షెడ్యూల్డో చేర్చాలని, దేశ జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఆజాది జేఏసీ ఛైర్మన్ బత్తుల సిద్ధేశ్వర్ పటేల్ మంగళవారం విరామ విరమణ చేశారు. ఓబీసీ జాతీయ మేధావుల ఫోరం జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయనకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్, సూరజ్ మండల్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఏఐసీసీ ఓబీసీ ఛైర్మన్ అనిల్ జైహింద్, సుప్రీంకోర్టు న్యాయవాది డా.కెఎస్.చౌహాన్ తదితరులు సిద్ధేశ్వర పటేల్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి బిల్వర్మతో జక్కని సంజయ్ బృందం చర్చలు చేసిన సందర్భంగా మంత్రి దీక్షను విరమించమని కోరారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి జనగణనలో కులగణన చేపట్టాలని, బీసీ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్డో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఆజాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగర నరహరి, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాద్గే, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.రామ్ నర్సయ్య, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, విశ్వపతి, శివ, చతుర్భుజి, కమల్ ప్రసాద్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫస్టియర్ లో 466/470 మార్కులు సాధించిన లలిత్



**బాలాపూర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** మీర్పేట్ త్రివేణి నగర్ కు చెందిన కె లలిత్ మనోహర్ గుప్తా మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్లో 470కి 466 మార్కులు సాధించి రాష్ట్రంలో ఉత్తమ ర్యాంకర్లలో ఒకరుగా నిలిచారు. అతనికి పలువురు అభినందనలు తెలిపారు. తండ్రి కే కిషోర్ గుప్తా డీఆర్ఎల్ లో ఉద్యోగం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ లో అభ్యసిస్తున్న లలిత్ మనోహర్ పదవ తరగతిలో 10 జిపిఎ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో స్టేట్ ర్యాంక్ సాధించాడని తెలిపారు.

## చంద్రబాబు జన్మదిన కానుకగా డీఎస్సీ ప్రకటన

### గ్రామ సర్పంచ్ జ్యోతి సముద్రం



**బెల్లంకొండ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగుల కోసం గత ఆరు సంవత్సరాలగా ఎదురుచూస్తున్న నిరీక్షణ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ కళ్ళల్లో చిరునవ్వును తలపించిందని బెల్లంకొండ తెలుగుదేశం పార్టీ ఎస్-ఎస్ఎల్ నాయకుడు గ్రామ సర్పంచి గడ్డి పర్తి సముద్రం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీని తన పుట్టినరోజు నిరుద్యోగులకు శుభవార్త కబురు చెప్పి నిరుద్యోగుల మొహంలో చిరునవ్వును చూపించారన్నారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ కోసం ఐదు సంవత్సరాలు నిరుద్యోగులు ఎదురుచూపుతో ఉన్నారని. డీఎస్సీ ని విడుదల చేయడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి. అభివృద్ధి సంక్షేమం సమపాలనలో సమన్వయంగా పరిపాలిస్తుందని గుర్తు చేశారు. ఈ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా కాకుండా. అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దటమే నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టో. పెట్టిన ప్రతి స్కీముని అద్భుతంగా ప్రతి ఒక్కరికి చెందే విధంగా కుటమి ప్రభుత్వం దృష్టి సారిస్తుందని సూచించారు. మచ్చలేని ప్రభుత్వం కూట్టుమి ప్రభుత్వాన్ని కొనియాడారు. పార్టీలకు అతీతంగా. సుపరి పరిపాలన అందచటమే నారా చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ మెగా డీఎస్సీ వల్ల. ఎంతోమంది బీఈడీలు పట్టబద్రులు చదువుకున్న నిరుద్యోగులకు ఇది ఒక వరం లాంటిదని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం పరుచుకొని, ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవాలని సూచించారు. భావితరాలకు పునాదులు వేసే మీరే ప్రస్తుత ప్రభుత్వం పనితీరును మెచ్చుకొని ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కూడా మీదేనని తెలియజేశారు. ఏది ఏమైనా గత ఐదేళ్లలో లేని డీఎస్సీ. ఇప్పుడు రావటం ఎంతో శుభ పరిణామం అని పేర్కొన్నారు.

## భూమి పరిరక్షణ పై అవగాహన అవసరం

### ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్



**బెల్లంకొండ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** 1970లో మొదలైన ఆధునిక పర్యావరణ విప్లవం పురస్కరించుకొని ఏప్రిల్ 22న వరల్డ్ ఎర్త్ డే ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపుతున్నారు. ప్రజల్లో అవగాహన కలిగించటమే దీని ముఖ్య ఉద్దేశం అని పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మంగళవారం పేర్కొన్నారు. సమస్త జీవకోటి భారాన్ని మోసేది ఈ పుడమి తల్లి అని అన్నారు. ఇది అందరికీ తెలిసిన విషయమే అయినా ఓవైపు కాలుష్యం పెరుగుతున్న అవేమి పట్టించుకోకుండా మనిషి తన అవసరాల కోసం ఇష్టం వచ్చినట్లుగా సహజ వనరులను తగ్గించి ఇప్పుడు ప్రాణవాయువు కోసం పరితపిస్తున్నాం. పంచభూతాలు కాలుష్యంలో చిక్కుకున్నాయి. మానవ ఆరోగ్యంపై పర్యావరణ క్షీణత, ప్రభావాలు గురించి అవగాహన పెంచుకుంటూ భూమాతను కాపాడుతూ ప్రకృతిలో శాంతిని నేలకొల్పటం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా శాంసన్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మన భూగోళాన్ని కాపాడుకోవటం కోసం చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల వాడకం తగ్గించాలి అనవసర విద్యుత్ వాడకాన్ని తగ్గించాలి అడవులను నాశనం చేయకుండా చెట్లను పెంచాలి. మహా వృక్షాలను కాపాడుకోవాలి భూమికి హాని చేసే ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు నిషేధించాలి పర్యావరణానికి అనుకూలమైన ఉత్పత్తులను ఉపయోగించు కోవాలి. ఇంటి పరిసరాల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి. సాధ్యమైనంత వరకు రీసైక్లింగ్ కు అవకాశం ఉండే వస్తువులనే ఉపయోగించాలి ట్యాపు లీకేజీలు, బ్రష్, స్నానం, వంట,గార్డెనింగ్ వంటి పనుల్లో అవసరానికి మించి నీటిని వినియోగించకూడదని ఆయన పేర్కొన్నారు.



**టీడీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ ఇటీవల ఆంధ్ర రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోట తిరుపతి లోని వారి నివాసం వద్ద కలిసి శుభాకాంక్షలు తెలిపిన. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న యాదవ సోదరుల అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.**

*-శ్రీకాళహస్తి, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):*

# భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**నిజాంపేట్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ ఎన్ కన్వెన్షన్ హాల్ లో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,అదనపు కలెక్టర్ మాధురి, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూ భారతి చట్టంపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూభారతి చట్టం సందేశం రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. ధరణి లో 33 మ్యాడుల్స్ ఉండేవి,కానీ రైతులకు ఏ మ్యాడుల్స్ లో అప్లై చేయాలో అర్థం కాకుండా ఉండేవి అని అన్నారు. రెవెన్యూ యంత్రాంగంతో భూ సమస్యలు పరిష్కారం చూపుతుందన్నారు. భూ సరిహద్దు సమస్యలు త్వరితగతిన సులభంగా పరిష్కరించబడతాయన్నారు. నూతన భూ చట్టం తో భూ సమస్యలు పరిష్కారంకాబోతున్నాయని రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం



ధరణిలో లేదని, ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతులు భూ యజమానులు భూ భారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయ వచ్చన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయన్నారు. అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో అశోక చక్రవర్తి, వ్యవసాయ అధికారి నూతన్ కుమార్ ఎంపీడీవో సంగ్రామ్ ఎమ్మార్వో నాగజ్యోతి వ్యవసాయ అధికారి ఆసియా బేగం రమేష్ చౌహన్ వినోద్ పాటిల్ లింగారెడ్డి రాధాకృష్ణ సెట్ రాములు సెట్ రఘుపతి రెడ్డి మన్నె కృష్ణ జింకల వెంకటేశం మిస్కిన్ పటేల్ జలా శంకర్ కాలేరు చరణ్ గోబుల సంగమేష్ పత్తి గారి శ్రీకాంత్ రైతులు, రైతు సంఘం నాయకులు,ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 28న సిపిఎం ఛలో కలెక్టరేట్

### మహా ధర్నాను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**వలిగొండ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కై డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28వ తేదీన సిపిఎం ఛలో కలెక్టరేట్ మహా ధర్నాను నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం పులిగిల్ల,కేర్చుపల్లి,వెలువర్తి, గ్రామాల్లో మహాధర్నా కరపత్రం ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 28న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయం నుండి పాదయాత్ర ప్రారంభించి కలెక్టరేట్ మహాధర్నా వరకు చేరుకుంటుందని తెలిపారు. పాలకులు మారిన పాలన తీరు మారడం లేదని ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయని ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన సమస్యలు పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఏళ్ల తరబడి నాన్చుతున్న వైనం ఉందన్నారు. జిల్లాలో సాగునీటి సమస్య కీలకంగా మారి ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని బసాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న పూర్తి చేసి సాగునీరు అందించలేకపోయారన్నారు. మూసి జల కాలుష్యంతో ప్రజల బ్రతుకులు ఆగమవుతున్న ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేకపోతున్నారని విమర్శించారు. ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించే ఉద్దేశంతో గత 20 సంవత్సరాల క్రితం ప్రారంభమైన పునాది గాని కాల్వ పనులు నేటికీ పూర్తి చేయలేకపోయారని నిధుల ప్రకటన తప్ప ఆచరణలో పనులు పూర్తిచేసి నీరును అందించలేకపోయారని కనీసం ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఎయిమ్స్ ఆస్పత్రి లో పూర్తి స్థాయి వైద్యం అందించలేక పోయారని విస్తరణ పనులు వేగంగా పూర్తి



చేసి ఎయిమ్స్ రూరల్ హెల్త్ కేర్ సెంటర్ లను జిల్లాలో ఏర్పాటు చేయాలని సంచార వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి తో పాటు సిహెచ్సి,పీహెచ్సీలలో,పల్లె దావఖానలలో డాక్టర్ సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటల వైద్య సేవా కేంద్రాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. మధిర గ్రామాల్లో వెంటనే రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించి అధికారుల ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. 28న జరిగే ఈ మహా ధర్నాకు జిల్లావ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కలుకూరి ముత్యాలు, కేర్చిపెల్లి శాఖ కార్యదర్శి దయ్యాల మల్లేశం, పులిగిల్ల శాఖ సహాయ కార్యదర్శి వేముల నాగరాజు,నాయకులు వరికుప్పల యాదయ్య,వేముల చంద్రయ్య,దొడ్డి యాదగిరి, వేముల ఆనంద్,వనం యాదయ్య, మారబోయిన ముత్యాలు, వేముల అమరేందర్, వరికుప్పల బాబు,మారబోయిన ప్రశాంత్,వేముల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కురుమల ఐక్యత చాటాలి

- **తెలంగాణ కురుమ సంఘం కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ**
- **బోడుప్పల్,ఫీర్జాదిగూడ కార్పోరేషన్ల సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు**

**పీర్జాదిగూడ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాజీ కార్పోరేటర్ కొడె పోచయ్య కురుమ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు యేగ్గే మల్లేశం కురుమ అదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించారు.రాష్ట్రంలో కురుమలను ఐక్యం చేసేందుకు సభ్యత్వ నమోదు చేసి మన కుల బలంను నిరూపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొడె పోచయ్య కురుమ మాట్లాడుతూ కురుమలు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కురుమ సంఘం నాయకులు జూకంటి రవి కురుమ, మాట్లాడుతూ డోర్ టు డోర్ సభ్యత్వం చేయాలన్నారు,బీర్ల శంకర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కురుమ సంఘం నాయకులు పనిచేయాలన్నారు. ఉప్పల్ జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ వెలుగు దేవస్థానం చైర్మన్ జన్ని రఘు కురుమ, ఫీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ల కురుమ సంఘం నాయకులు ఆసర్ల బీరప్ప కురుమ మాట్లాడుతూ సంఘం పార్టీలకు



అతీతంగా పనిచేయా లన్నారు సంఘం నాయకులు అన్ని పార్టీలో ఉన్నారు. కాబట్టి వారికి పనిచేయాలన్నారు మేడిపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు కవిడే కుమార్ మాట్లాడుతూ జంట కార్పొరేషన్లలో సంఘం సభ్యత్వం చేయిస్తామన్నారు. కురుమల ఐక్యతతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ అధ్యక్షులు జోగు సోమయ్య కార్యదర్శులు గొరిగే శ్రీనివాస్ కురుమ జూకంటి వెంకటేష్ కురుమ మత్స్యగిరి కురుమ ఒగ్గు భిక్షపతి కురుమ చిన్నం బీరప్ప కురుమ మాదారం మనోజ్ కురుమ సిద్దు కురుమ శ్రీశైలం కురుమ, దేవేంద్రనగర్, బొడుప్పల్, వెస్ట్ బోడుప్పల్ చెంగిచెర్ల గణేష్ నగర్ పార్వతీనగర్ మల్లికార్జున నగర్ మేడిపల్లి పీర్జాదిగూడ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో జై సంవిధాన్ పాద యాత్ర




**రామంతపూర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ లో మంగళవారం రాత్రి రామంతపూర్ ఈస్ట్ శ్రీనివాస పురం వివేక నగర్ లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేయడం జరిగింది. టీపీసీసీ పిలుపు మేరకు రామంతాపూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కోర్డినేటర్ రామకృష్ణ పాదయాత్ర ప్రారంభానికి వారు వారి ఆశయాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే గొప్ప పత్రిక. ఇది మన దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు నడిపే దీపస్తంభం. అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్గించి, రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళి గౌడ్, రామంతపూర్ డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల జంగయ్య, భాస్కర్ బెస్త, గరిక సుధాకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గాయత్రి గౌడ్, మెంగా శోభ, సంతోషి, ఝాన్సీ, అనిత, శాంతి, సీమకళ్ళ జంగయ్య, విజయ్ కుమార్, అరుణ్, సాయి అశోక్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి తోట శంకర్, ఉప్పు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ మతిన్, స్వామి చిన్న, మహమ్మద్ సాదిక్, సూరి ఐకాన్ మధు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థిని



**పెబ్బేరు, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఏఎస్ఐ లక్ష్మీ పతి మనుమరాలు మోహన్, శ్రీలక్ష్మి ల కుమార్తె అను ఎంపీసీ ప్రథమ సంవత్సరం 470 మార్కులకి గాను 468 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించింది. కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినికి స్థానికులు అభినందనలు తెలిపారు.

## అరూరు అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**వలిగొండ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో అంగన్వాడి-3 కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలమణి హాజరై మాట్లాడుతూ 3 నుండి 6 సంవత్సరాల పిల్లల్ని కచ్చితంగా అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు. పిల్లలకి అవసరమయ్యే వర్క్ బుక్స్, కిట్స్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆర్ సుజాత, ఆశ సంతోష, ఏఎన్ఎం శోభారాణి, సంధ్య, పి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్జి ఎస్. శిరీష

### విద్యార్థులకు ఎలాంటి లోటు రాకుండా చూసుకోవాలి



**వలిగొండ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని లోతుకుంటలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వసతులు ఏర్పాట్లు భోజనం డార్మెటరీ బాత్రూంలను తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి గా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి లోటు రాకుండా ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు అనుగుణంగా పిల్లలకి సేవలు అందించాలని వారు కోరారు. ఈ తనిఖీలో లీగల్ వాలంటీర్స్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, నైట్ డ్యూటీ ఇన్చార్జి అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సాధన మానసిక వికలాంగుల కేంద్రం తనిఖీ

### జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష

**వలిగొండ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల లీగల్ సర్వీస్ అథారిటీ రామన్నపేట ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని టేకుల సోమా రం గ్రామంలో గల సాధన మానసికల వికలాంగుల ఆశ్రమం ను రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శిరీష ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ వికలాంగులకు కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు, వసతులు, సదుపాయాలపై ఆరా తీసి పరిశీలించారు. అనంతరం అక్కడ రిజిస్టర్లు, డాక్యుమెంట్లు పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలు బత్తుల గణేష్ కానుగంటి శ్రీశైలం ఆశ్రమ ఇంచార్జ్ లు మీనాక్షి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం పేద ప్రజలకు చుట్టం రెవిన్యూ మంత్రి పొంగులేటి

### భూ భారతి నియమాలను వివరించిన జిల్లా కలెక్టర్

### పేద ప్రజల రైతులకు అండగా భూ భారతి: ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పేద ప్రజలకు చుట్టం లాంటిదని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి రైతులను పేద ప్రజలను ఎంతోమందిని ఇబ్బందులకు గురి చేసిందని అలా జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి ని బంగాళాఖాతంలో కలిపి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు పేద ప్రజలకు అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రభుత్వం ప్రత్యేకంగా కొన్ని రోజులపాటు సంబంధిత అధికారులతో చర్చించి అందరి ఆలోచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని మంత్రి తెలిపారు రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క రైతు పేద ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా మీ వద్దకు అధికారులు వచ్చి మీ సమస్యలను పరిష్కరిస్తారని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పేరుతో వందల ఎకరాల భూమిని స్వాహా చేసిందని ఒక నలుగురు మాత్రమే ఆ ధరణిని ఏర్పాటు చేసి ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తుంగలో తొక్కి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రైతులకు రైతు రుణమాఫీ చేసిందని భూ భారతి చట్టాన్ని పేద ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని



ఆయన అన్నారు అంతేకాకుండా గతంలో ధరణి తో గొడవలు జరిగి హత్యలు జరిగిన సంఘటనలు కూడా జరిగాయని ఈ ధరణిని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందాన్ని చూడాలి అనే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వ దెయ్యం అని అన్నారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి అందరికీ సమానత్వం కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేద ప్రజలకు అండ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ తీసుకురావాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి వల్ల పేద ప్రజలకు రైతులకు మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని ఈరోజు ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్మించుకున్నారని అన్నారు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పేద ప్రజలకు రైతులకు పండుగలాగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ప్రతి పేద ప్రజల కుటుంబాల లో ఆనందాన్ని నింపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో భూ భారతి చట్టాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఎవరు ఎలాంటి ఆందోళనలు చెందకుండా తమ



యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ భారతి చట్టంపై రైతులకు పేద ప్రజలకు అధికారులకు ప్రతి ఒక్కరికి భూ భారతి చట్టం యొక్క నిబంధనలను క్షుణ్ణంగా వివరించారు అంతేకాకుండా ప్రజలు రైతులు భూ సమస్యలపై ఎలాంటి ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా మీ గ్రామాలలోనే భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహిస్తారని అధికారులు మీ వద్దకే వచ్చి మీ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తారని మీరు ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ సీష్టి అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీవో శేఖర్ రెడ్డి స్థానిక తాసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో జితేందర్ రెడ్డి వివిధ మండలాల మార్కెట్ చైర్మన్లు సింగిల్ విండో చైర్మన్లు మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ నాయకులు బత్తిని లింగయ్య గరిసె రవి బత్తిని సహదేవ్ బోళ్ల శ్రీనివాస్ కాసుల వెంకన్న గౌడ్ కొండూరు భాస్కర్ గౌడ్ బద్ధం సంజీవరెడ్డి చిలుగురి సత్తిరెడ్డి చెరుకు శివయ్య కొండూరు సాయి గౌడ్ బత్తిని పాండు బత్తిని వరుణ్ మైసొల్ల ప్రవీణ్ సంబంధిత అధికారులు రైతులు పేద ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సిఎస్ఐఆర్ స్టార్ట్ అప్ కాంక్లేవ్ ప్రారంభించిన కేంద్ర మంత్రి

**హబ్సిగూడ, ఏప్రిల్ 22( నిఘా న్యూస్):** కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హైదరాబాద్ హబ్సిగూడ లో సి ఎస్ ఐ ఆర్ స్టార్ట్ అప్ కాంక్లేవ్ ను ప్రారంభించారు. నగరంలోని సి ఎస్ ఐ ఆర్ లాబొరేటరీలు, ఐఐసిటి, సీసీఎంబీ, ఎన్‌జిఆర్ఐ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో 70 పైగా స్టార్టప్ లు తమ ఉత్పత్తులు, ఐడియాలను ప్రదర్శించాయి. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలమైన ఐరన్ వంతెన

**ఎప్పుడు కూలుతుందోనని ఆందోళనలో వాహన దారులు**

**మొవ్వ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం కాజా గ్రామంలో ఐనంపూడి డ్రైనేజీ పై ఉన్న ఐరన్ వంతెన పూర్తిగా తుప్పు పట్టి శిథిలమై ప్రమాద భరితంగా ఉంది. వంతెన శిథిలమై సంవత్సరాలు గడుస్తున్న గత, ప్రస్తుత పాలకులకు చీమ కుట్టినట్టు లేదు. నిత్యం మొవ్వ టూ బందరు రవాణా ఈ వంతెన మీద జరుగుతోంది. మొవ్వ నుండి బందరు వరకు గల గ్రామాలకు ఏకైక రహదారి. ఆర్టీసీ బస్సు రవాణా ఇబ్బందికరంగా ఉంది. పాత వంతెన శిథిలమై ఒకవైపు ఉంటే మరొకవైపు రన్నింగ్ లో ఉన్న ఐరన్ వంతెన కూడా శిథిల మైంది. సంవత్సరాలు గడుస్తున్న పాలకులకు వీసమెత్తు కనికరం లేదు. మంగళవారం కాజా గ్రామంలో శిథిలమైన వంతెనను స్థానిక ప్రజానీకంతో కలిసి సిపిఎం మండల నాయకులు పరిశీలించారు. వెంటనే వంతెన నిర్మాణాన్ని చేపట్టి ఈ ప్రాంత ప్రజానీకానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం శాఖ కార్యదర్శి కొడాలి కరుణాకర్ రావు, స్థానికులు జాన్, శ్రీనివాసరావు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## నూతన మున్సిపాలిటీగా ఎల్లంపేట్




**మేడ్చల్, ఏప్రిల్ 22(నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట్ గ్రామ పంచాయితిని నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేయడం జరిగింది. మండలంలోని బండ మాదారం, శ్రీరంగవరం, నూతనకల్, మైసిరెడ్డిపల్లి, కోనాయిపల్లి, లింగాపూర్, డబిల్ పూర్, రావల్ కోల్, సైదోని గడ్డ తాండ, సోమారం, రాజ బొల్లారం తండా, రాజ బొల్లారం, ఘనాపూర్ గ్రామ పంచాయతీలను ఎల్లంపేట మున్సిపాలిటీలో విలీనం చేస్తూ జీవో విడుదల చేశారు.

## ఇంద్రారెడ్డికి నివాళులర్పించిన సబితా రెడ్డి



**బాలాపూర్, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** మాజీ హోంమంత్రి తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మీర్పేట్ బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేశ్వరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో ఆయన ఆశయాలను కొనసాగించాలని నాయకులు తీర్మానించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి మాట్లాడుతూ ఇంద్రా రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిచిన తొలి నాయకుల్లో ఒకరని, ఆయన బడుగు, బలహీన వర్గాల కోసం చేసిన పోరాటం ఆదర్శప్రాయమైనదని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్, సిద్దాల బీరప్ప, మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాలరాజ్, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, సుర్విలత శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీలేరు నదిలో గల్లంతు...

# శబరి నదిలో మృతదేహాలు లభ్యం





- మూడు రోజులకు బయటపడ్డ మృత దేహాలు
- ఆయువకుల అంతిమయాత్రలో ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

**చింతూరు, ఏప్రిల్ 22(నిఘా న్యూస్):** మండలంలోని కల్లేరు గ్రామపంచాయతీ సీలేరు నదిలో ఆదివారం విహారయాత్ర కని వెళ్లి నీటిలో గల్లంతైన నాగులపల్లి దిలీప్, శ్రీనివాసుల మృతదేహాలు మూడు రోజుల తర్వాత గుర్తు పట్టని విధంగా శబరి నదిలో లభ్యమైనాయి. ఎన్‌డిఆర్ఎఫ్, పోలీసు బృందాలు మూడు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టినారు. కడసారి చూపు కోసం కన్నవారు ఆత్మీయులు స్నేహితులకు మంగళవారం ఉదయం విగత జీవులుగా శబరి నదిలో యువకుల మృతదేహాలు దర్శనం ఇవ్వడంతో ఒక్కసారిగా రోధనలు మిన్నంటాయి. నిత్యం తమ మధ్యన ఉంటూ సరదాలు షికార్లు చేసి సంతోషంగా గడిపే మిత్రులు భయానకంగా మృత దేహాలుగా మారి కనిపించడంతో తోటి వారు గుండెలవిసేలా విలపించారు. బాధిత రెండు కుటుంబాల్లో ఒక్కరే మగ సంతానం కావడంతో వారి దుఃఖాన్ని ఆపే ప్రయత్నం ఎవరికి సాధ్యపడలేదు. అనంతరం మృతదేహాలను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్ట్ మార్టమ్ నిర్వహించారు. ఎస్సై రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. యువకుల అంతిమయాత్రలో ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ పాల్గొన్నారు. యువకులు గల్లంతైన రోజు నుండి మూడవ రోజు వరకు అధికార యంత్రాంగంతో పాటుగా జమాల్ ఖాన్ తన సిబ్బందితో నాటు పడవలను ఏర్పాటు చేసుకొని గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. మృతదేహాలు లభ్యమైన వెంటనే ప్రభుత్వ వైద్యులను సిబ్బందిని ఫోన్లో సంప్రదించి పంచనామా వెంటనే జరిగేలా చూడాలని తెలిపారు. అధికారులను అప్రమత్తం చేసి మృతదేహాలు ఎక్కువసేపు ఉండకుండా త్వరగా కార్యక్రమం పూర్తి చేయవలసిందిగా కోరినారు. వారికి కావలసిన అంతిమ సంస్కారాలకు తన జెసిబి సహాయంతో సమాధులను తవ్వించి దగ్గర ఉండి కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రపంచ గమనాన్ని మార్చిన లెనిన్

**లెనిన్ జయంతి సందర్భంగా ఘన నివాళి**




**ఖమ్మం, ఏప్రిల్ 22(నిఘా న్యూస్):** సిద్దాంతం, ఆచరణ, పోరాటంతో ప్రపంచ గమనాన్ని మార్చిన మహనీయుడు విఐ లెనిన్ అని ఆయన మార్గం నేటికి ఆదర్శనీయమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మార్క్స్ భావజాలంలోని విప్లవ సారాంశాన్ని సిద్దాంతంగా కార్యచరణ రూపంలోకి తీసుకు వచ్చిన మహా మేధావి లెనిన్ అన్నారు. విఐ లెనిన్ 155వ జయంతి సందర్భంగా స్థానిక గిరిప్రసాద్ భవన్లో మంగళవారం లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ లెనిన్ కార్మిక, ఉత్పాదిక వర్గాలను సైద్ధాంతికంగా, రాజకీయంగా చైతన్యం చేసి సాయుధులను చేశారన్నారు. అక్టోబర్ విప్లవం విజయవంతం తర్వాత కేవలం రష్యాకు పరిమితం కాకుండా ప్రపంచ సోషలిస్టు పునర్నిర్మాణం, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నిర్మాణంపై దృష్టి సారించారని హేమంతరావు తెలిపారు. మారిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో లెనిన్ మార్గం, ఆచరణ మరోమారు ఎజెండాపైకి వచ్చిందన్నారు. ఆర్థిక అంతరాలు పెరిగి సంపద అతి కొద్ది మంది చేతుల్లో పోగుపడుతున్న సమయంలో ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత వామపక్ష లౌకిక శక్తులపై ఉందన్నారు. సమాజాన్ని చీల్చే దిశగా మతోన్మాదం పెచ్చరిల్లుతుందని ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో ప్రజల పక్షాన పోరాడటమే లెనిన్కు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ –సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె.శ్రీనివాస్, యానాలి సాంబశివరెడ్డి, ఎస్కె సైదా, చావా వెంకట్రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగిని వేధించిన మున్సిపల్ మేనేజర్

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కార్మిక, మహిళా సంఘాల నేతలు**



**నారాయణపేట, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** గత కొన్ని రోజులుగా మునిసిపల్ మహిళా ఉద్యోగులను వేధిస్తున్న మున్సిపల్ మేనేజర్ పై చర్య తీసుకోవాలని మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ ,టియుసిఐ జిల్లా నాయకులు కాశీనాథ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నారాయణపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ ఉద్యోగులపై తిట్ల పురాణాలతో చెలరేగిపోతున్నారని పత్రికలో రాయలేని విధంగా,బహిరంగ మాట్లాడలేని దుర్భాషలతో మేనేజర్ చిందులేస్తున్నారని విషయం ఈనెల 16న కమిషనర్ దృష్టి కూడా తీసుకొని పోవడం జరిగిందని అన్నారు. ఈ విషయం మునిసిపల్ కమిషనర్ కు గతంలో పిర్యాదు చేయగా మరోసారి ఇట్లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూద్దామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కమిషనర్ మందలించి వారం రోజులు గడవక ముందే, మహిళా ఉద్యోగిని పై కోపపడుతూ దుర్భాషలాడుతూ ఊగిపోయాడని వివరించారు. మహిళల అని చూడకుండా కనీసం గౌరవం లేకుండా ఒక ఆఫీసర్ కు ఇది తగదని ఎన్నిసార్లు చెప్పినా విన్నవించుకోవడంలేదని కలెక్టర్ దగ్గర వాళ్లు వాపోయారు. కనుక ఈ విషయంపై సమగ్రమైన విచారణ చేసి దుర్భాషలాడుతున్న మున్సిపల్ మేనేజర్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మహిళా సంఘం నేతలు మాధవి, జ్యోతి ,సాయి తదితరులు ఉన్నారు.

## అనుమతి ఒకచోట తవ్వకాలు మరోచోట

**ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఇసుక మాఫియా**



**పెబ్బేరు, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** అనుమతి ఒక చోట ఉంటే మరొక చోట నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 6 ట్రాక్టర్లను పెబ్బేరు తహసీల్దారు లక్ష్మి మంగళవారం సాయంత్రం పట్టుకున్నారు. గతంలో రాంపూర్ వద్ద అక్రమంగా నిల్వ చేసిన డంపులను సీజ్ చేసి వేలం నిర్వహించగా వనపర్తికి చెందిన ఓ వ్యక్తికి దానిని దక్కించుకున్నారు. అయితే ఆ వ్యక్తి మత్రమే ఆ డంపుల్లోని ఇసుకను ఇతర చోట్లకు తరలించేందుకు అనుమతి ఉంది.కాని కొందరు ఆ డంపుల ఇసుకను తరలిస్తున్నామని చెప్పి రాంపూర్ వద్ద వాగు నుంచి ఇసుకను అక్రమంగా ట్రాక్టర్లలో నింపుకొని తరలిస్తున్నారు. ఈ అనుమతులను ఆసరాగా చేసుకుని ఇసుక మాఫియా అక్రమార్కులు అనుమతి ఇచ్చిన చోట కాకుండా వేరే చోట తవ్వకాలు జరుపుతూ రూ.లక్షల్లో విలువ చేసే ఇసుకను గుట్టుగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతి ఒకచోట, తవ్వకాలు మరోచోట చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. దీనిపై పక్కా సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ లక్ష్మీ, డీటీ, ఆర్ ఐలు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పెబ్బేరు తహసీల్దార్ ఆఫీసుకు తరలించారు. విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని తహసీల్దార్ లక్ష్మీ తెలిపారు.

### మైనింగ్ ఆదాయానికి గండి...

ఇసుక అక్రమ రవాణాతో మైనింగ్ శాఖ లక్షల రూపాయలు నష్టపోతున్నా అధికారులు నోరు మెదపక పోవడం వెనుక అంతర్యమేమిటో బోధపడడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శ్యాండ్ టాక్సీ వాహనాలు నడపవల్సి ఉంటుంది.ఇసుక ఎవరికి అవసరం ఉంటే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని తహసీల్దార్ ద్వారా అనుమతి పొందాలి.అనుమతి పొందిన పత్రంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ వద్దకు వెళ్లి అక్కడ ఉన్న అధికారికి అనుమతి పత్రం చూపించి ఇసుకను ట్రాక్టర్లలో తీసుకెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుతం పెబ్బేరు మండలంలోని రాంపూర్ వద్ద ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ వద్ద భిన్నమైన పరిస్థితి కన్పిస్తోంది. అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో ఎవరికి వారు ఇసుకను అక్రమంగా కొల్లగొట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ పనులకు ఇసుక అవసరం ఉన్న సందర్భంలో ప్రభుత్వం వాడుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ఇదే ఇసుక దోపిడీ దారులకు వరంగా మారింది. దీనిని సాకుగా చూపి రాత్రి పగలు తేడా లేకుండా తోడేళ్లలా ఇసుకను తోడేస్తున్నారు. దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## క్యాన్సర్ బాధితురాలికి

# 10 లక్షల సాయం చేసిన జగ్గన్న

**సంగారెడ్డి ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి పి సిసి) వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సదాశివపేటకు చెందిన అమనీ అనే క్యాన్సర్ బాధితురాలికి రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. అమనీ గత కొన్ని నెలలుగా క్యాన్సర్‌తో పోరాడుతూ, చికిత్స కోసం ఇప్పటికే ఏడు లక్షల రుణాలు తీసుకుంది. ఆమె భర్త మరణించిన తరువాత, ఇద్దరు కుమార్తెలకు తల్లి కూడా, తాను ఎదుర్కొంటున్న ఆర్థిక భారం వల్ల ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నానని ఉద్వేగంతో చెప్పింది. ఈ పరిస్థితిని చూసిన జగ్గారెడ్డి మంగళవారం సదాశివ పేటలో బాధితిరాలు ఇంటికి స్వయంగా వెళ్లి పరామర్శించారు. కుటుంబ పరిస్థితలను గమనించి వెంటనే రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. మంచి వైద్యం చేసుకోవాలని సూచించారు. నిరుపేద కుటుంబం తోడుగా నిలువడం తో కన్నీటి పర్యంతం అయ్యారు. తన కుటుంబ పరిస్థితులు జగ్గా రెడ్డికి వివరించారు. అంతేకాకుండా, ఈ విషయం సీఎం రేవంత్ రెడ్డికి వివరించి మరింత సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. మధ్యతరగతి, పేద కుటుంబాలకు అండగా నిలవడం తన లక్ష్యమని తెలిపారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న అనేకమంది నిరుపేదలకు దాతలు సహాయం చేయాలని సిద్ధంగా ఉన్నారని, మీడియా ఇలాంటి ఘటనలను ప్రజల ముందు తీసుకెళ్లాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రశంసించారు. ఇలాంటి కీలక ఆరోగ్య సంరక్షణ



నిర్ణయాల ద్వారా పేదలకు ఉపశమనం లభిస్తున్నదని అభిప్రాయపడ్డారు. తన దాతృత్వ చర్యలను ప్రచారం కోసం చేయడంలేదని స్పష్టం చేస్తూ, ఇలాంటి ఉదంతాలను మీడియా ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో పంచుకుంటున్నానని తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు పేద కుటుంబాలు సాధారణ వైద్యం కూడా అందుకోవలేక పోతున్నాయని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. చివరిగా, దాతలు, సహృదయులు ముందుకు వచ్చి క్యాన్సర్ బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. క్యాన్సర్ బాధితుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ మానవతా కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో గాలిని కూడా కొనుక్కునే పరిస్థితులు..!

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పుడమి తల్లి ఆయుష్షును పెంచుదాము
- జగ్గంపేటలో ఘనంగా ధరిత్రి దినోత్సవం



**జగ్గంపేట, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** భూమిని కాపాడు కున్నప్పుడే మానవాళికి మనుగడని వాకర్స్ హెల్త్ క్లబ్ ఫౌండర్, మాజీ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అన్నారు. ధరిత్రి దినోత్సవ సందర్భంగా జగ్గంపేట అగ్నిమాపక కేంద్రం వద్ద జగ్గంపేట వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్త కొండబాబు, ఎమ్మార్వో రమేష్, అగ్నిమాపక అధికారి ఎస్ లక్ష్మణరావు, ఎలక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి మానవులకే కాదు కోట్లాది జీవరాసులకు మొక్కలకు నిలయమని భూమిపై ఏ జీవి అయినా ప్రాణాలతో జీవించాలంటే గాలి, నీరు, ఆహారం అవసరమని మరి భూమిని నాశనం చేస్తుంటే ఈ వనరులన్నీ తరిగి పోతాయని అన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి మరింత హాని కలుగుతుందని ఇప్పటికే నీరు, ఆహారం కొనుక్కుంటున్నామని భవిష్యత్తులో గాలిని కూడా కొనుక్కునే పరిస్థితి వస్తుందని అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలు భూమిని నాశనం చేస్తున్నాయని దీనివల్ల అధిక వరదలు, భూకంపాలు, వాతావరణంలో మార్పులు గ్లోబల్ వార్మింగ్ వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఇప్పటికే ఓజోన్ పొరదెబ్బతిన్నని దీనివల్ల అధిక ఎండలు, అధిక వర్షాలు, గడ్డకట్టించే చలి ఇవన్నీ గత దశాబ్ద కాలంగా క్రమక్రమంగా జరుగుతున్న మార్పులు మనిషి జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఇప్పటికైనా భూమి సమస్యలు పట్టించుకోకపోతే మరెన్నో ప్రమాదాలు చవి చూడవలసి వస్తుందని కొత్త కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట సాయిరాం, తోలేటి సూర్య నారాయణ, ముమ్మిడివరపు సురేష్, చంద్రమౌళి వెంకట శాస్త్రి, వి.నాగసత్య, మానేపల్లి సతీష్, డి ఉదయభాస్కర్, మాతంశెట్టి సాయిబాబా, రామిశెట్టి చంద్రశేఖర్, కేవివి శేఖర్ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com